

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 3, మే 2026 | 16 పేజీలు




కలెక్టర్ ఆదేశాలకే దిక్కులేదా..?

భూపాలపల్లి మున్సిపాలిటీలో బరితెగించిన అక్రమార్కులు

రెక్వెస్ట్ లేటర్ ముసుగులో ఇసుక దోపిడీ

ప్రభుత్వ పనులు గాలికి.. ప్రైవేటు వెంచర్లకు తరలింపు

2లో

# ఇసుక అక్రమార్కులపై ఉక్కుపాదం

## మున్సిపల్ ఇసుక అసురం

జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఇసుక మాఫియా పంజా విసురుతోంది. మున్సిపాలిటీ కేంద్రంగా సాగుతున్న ఈ అక్రమ దందాకు అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా కలెక్టర్ ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించినా, మున్సిపల్ యంత్రాంగం మాత్రం ఆ ఆదేశాలను బుట్టదాఖలు చేస్తూ అక్రమార్కులకు రెడ్ కార్పెట్ పరుస్తోంది.

# అనుకున్నట్లే అయ్యింది

వాణిజ్య సిలిండర్ పై వడ్డన

దేశ చరిత్రలో అతిపెద్ద పెంపు ఇదే

మూడు నెలల్లో మూడోసారి పెంపు

ధరలు పెంచనున్న హోటల్స్ యాజమాన్యాలు

పెరగనున్న పెట్రోల్, డీజిల్ ధరలు

ఆందోళనకు సిద్ధమవుతున్న రాజకీయ పక్షాలు

2లో

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : ప్రజలు, రాజకీయ పక్షాల నాయకులు, ప్రతి ఒక్కరూ అనుకున్నట్లుగానే, ఊహించినట్లుగా జరిగింది. దేశంలోని ఐదు రాష్ట్రాల ఎన్నికల పోలింగ్ అనంతరం గ్యాస్ ధరలు పెరుగుతాయని ఊహిస్తూ వచ్చిన విషయాలు కేంద్ర ప్రభుత్వం నిరూపించింది. మూడు మాసాలుగా గ్యాస్ ధరలు పెంచుతూ వస్తుంది. 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర విపరీతంగా పెంచింది. దేశ చరిత్రలో పెద్ద మొత్తంలో వాణిజ్య సిలిండర్ ధర పెరగటం ఇదే మొదటిసారి అని రాజకీయ పక్షాల నాయకులు, ప్రజలు అంటున్నారు.







# అనుకున్నట్లే అయ్యింది

**వాణిజ్య సిలిండర్ పై వడ్డన**
**దేశ చరిత్రలో అతిపెద్ద పెంపు ఇదే**
**మూడు నెలల్లో మూడోసారి పెంపు**
**ధరలు పెంచనున్న హోటల్స్ యాజమాన్యాలు**
**పెరగనున్న పెట్రోల్, డీజిల్ ధరలు**
**ఆందోళనకు సిద్ధమవుతున్న రాజకీయ పక్షాలు**

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :**

ప్రజలు, రాజకీయ పక్షాల నాయకులు, ప్రతి ఒక్కరూ అనుకున్నట్టుగానే, ఊహించినట్టుగా జరిగింది. దేశంలోని ఐదు రాష్ట్రాల ఎన్నికల పోలింగ్ అనంతరం గ్యాస్ ధరలు పెరుగుతాయని ఊహిస్తూ వచ్చిన విషయాలు కేంద్ర ప్రభుత్వం నిరూపించింది. మూడు మాసాలుగా గ్యాస్ ధరలు పెంచుతూ వస్తుంది. 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర విపరీతంగా పెంచింది. దేశ చరిత్రలో పెద్ద మొత్తంలో వాణిజ్య సిలిండర్ ధర పెరగటం ఇదే మొదటిసారి అని రాజకీయ పక్షాల నాయకులు, ప్రజలు అంటున్నారు. ఒకేసారి 993 రూపాయలు పెంచడంతో వాణిజ సిలిండర్ ధర రూ. 3,314 చేరింది. హోటల్స్ లో అల్పాహారం తినేవారిపై భారం పడనుంది. సిలిండర్ ధర పెంచడంతో హోటల్స్ యాజమాన్యాలు కూడా అల్పాహారం ధరలు పెంచేందుకు సిద్ధమయ్యారు. ధరలు భారీగానే పెంచేందుకు యాజమాన్యాలు నిర్ణయించారు. ఈ ఏడాది జనవరి నుంచి చూసుకుంటే ఆరుసార్లు గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచింది. ధర పెంపు 84 శాతానికి చేరుకుంది. హోటల్స్, రెస్టారెంట్లు, టీ దుకాణాల నిర్వహణ భారమైనప్పటికీ ఉపాధి కోసం నడపక తప్పదు. చివరికి ధరలు పెంచి హోటల్స్ యాజమాన్యాలు ప్రజలపై భారం మోపనున్నారు. పెంచిన గ్యాస్ ధరలను భరించలేక గ్రామాల్లో చిన్న చిన్న హోటల్స్ మూసివేసేందుకు రంగం సిద్ధమైంది. ప్రతి మండల కేంద్రంలో చిన్న చిన్న హోటల్స్ ఏర్పాటు చేశారు. అంతగా వ్యాపారము ఉండదు. దీంతో మూసి వేయక తప్పదం లేదు. పట్టణ, నియోజకవర్గ కేంద్రాల్లో హోటల్స్ మంచిగానే నడుస్తాయి. సదర్ పట్టణాల్లో హోటళ్ల యాజమాన్యాలు హోటల్స్ నిర్వహించాలంటే ధరలు పెంచక తప్పదు లేదు. 19 కిలోల వాణిజ్య సిలిండర్ ధర ఇంతకుముందు 2,321 రూపాయలు ఉండగా ప్రస్తుతం 3,314 రూపాయలకు చేరింది. ఒక్కసారి 993 రూపాయలు పెంచిన ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కింది. ఐదు కిలోల సిలిండర్ ధర ఇంతకుముందు 673 రూపాయలు ఉండగా ప్రస్తుతం 914 రూపాయలకు పెరిగింది. ఒక్కసారిగా 214 రూపాయలు పెంచారు. ఈ ఏడాది జనవరిలో 19 కేజీల వాణిజ్య సిలిండర్ ధర 1,801 రూపాయలు ఉండగా మే నెల వచ్చేనాటికి రూ. 3,314 కు చేరింది. ప్రస్తుతం గ్యాస్ ధర భారీగా పెరగడంతో మరికొన్ని హోటల్స్ మూత వేసేందుకు సిద్ధమవుతున్నారు. బ్లాక్ లో 19 కేజీల వాణిజ్య సిలిండర్ ఐదు నుంచి 6 వేల రూపాయలు చెల్లించి కొనుగోలు చేయాలంటే హోటల్స్ నిర్వాహకులకు ఇబ్బందిగానే ఉంటుంది. దీంతో హోటల్స్ నిర్వహించలేని పరిస్థితి ఏర్పడింది. హోటల్స్ లో టిఫిన్ తినే , కాఫీ తాగే పరిస్థితి లేకుండా పోయింది. కార్మికులు ఉపాధి కోల్పోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. హోటల్స్ లో పనిచేస్తూ కుటుంబ పోషణ నిమిత్తం సంపాదించుకుంటున్న కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. దృష్టి సారించారు. అంతేకాకుండా పోస్ట్ గ్రాడ్యుయేషన్ హాస్టల్ లపై కూడా గ్యాస్ పెంపు భారం పడింది. ధరలు పెంచమని, ద్రవ్యోల్బణాన్ని నియంత్రి స్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం నిలబెట్టుకోలేదని రాజకీయ పక్షాల నాయకులు తీవ్రస్థాయిలో కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారు. వాణిజ సిలిండర్ ధర పెంపు మేడే కానుకగా మోడీ ప్రకటించారని వామ పక్షాల నాయకులుఎద్దేవా చేస్తున్నారు. ప్రజల ప్రయోజనాలను కాపా డడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ చమురు రంగ సంస్థలు ధరలను పెంచి సామాన్యుల నడ్డి విరిచాయి. ఇది ఇలా ఉండగా గ్యాస్ ధరల పెంపు సామాన్యులపై భారం పడిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. హోటల్స్, రెస్టారెంట్స్, కేఫ్ ల యజమానులు తీవ్రంగా నష్టపోనున్నందున పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. సామాన్య ప్రజల జీవన ప్రమాణాలపై ప్రభావం చూపుతుం దన్నారు. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగియగానే ధరల పెంపు నిర్ణయం సరైంది కాదన్నారు. భారత రాష్ట్ర సమితి, వామపక్షాలైన సిపిఎం, సిపిఐ, ట్రేడ్ యూనియన్స్ సిఐటియు తదితర సంఘాల ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ ధరలను తగ్గించేంతవరకు ఆందోళనలు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. దేశ చరిత్రలో ఇంత భారీగా ధరలు పెంచడం ఎవరికి మింగుడు పడడం లేదు. పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెరుగుతాయని ప్రచారం జరుగుతుంది. లీటరుకు నాలుగు నుంచి ఐదు రూపాయలు పెంచు తారని ప్రచారం జరుగుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువులు, కూరగాయల ధరలు పెరగడంతో సామాన్య ప్రజలకు జీవనం భారంగా పరిణమించిన తరుణంలో గ్యాస్ ధరలు విపరీతంగా పెరగడం పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతారని ప్రచారం జరుగుతుండడంతో ప్రజలకు పాలు పోను పరిస్థితి నెలకొంది. కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి ధరలు తగ్గించేంతవరకు ఐక్య పోరాటాలు నిర్వహించక తప్పదు అంటున్నారు.

## మున్సిపల్ ఇసుక అసురం

**కలెక్టర్ ఆదేశాలకే దిక్కులేదా..?**
**భూపాలపల్లి మున్సిపాలిటీలో బరితెగించిన అక్రమార్కులు**
**రెక్వెస్ట్ లేటర్ ముసుగులో ఇసుక దోపిడీ**
**ప్రభుత్వ పనులు గాలికి.. ప్రైవేటు వెంచర్లకు తరలింపు**
**జయశంకర్ భూపాలపల్లి ప్రభాతవార్త**

**జిల్లా కేంద్రంలో ఇసుక మాఫియా పంజా విసురుతోంది. మున్సిపాలిటీ కేంద్రంగా సాగుతున్న ఈ అక్రమ దందాకు అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా కలెక్టర్ ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని ఆదేశించినా, మున్సిపల్ యంత్రాంగం మాత్రం ఆ ఆదేశాలను బుట్టదాఖలు చేస్తూ అక్రమార్కులకు రెడ్ కార్పెట్ పరుస్తోంది.**

**అధికారికంగా.. అనధికార దోపిడీ**

ప్రభుత్వ పనుల కోసం ఇసుక కావాలంటూ ఇచ్చే రిక్వెస్ట్ లెటర్స్ ఇప్పుడు మాఫియాకు లైసెన్సులుగా మారాయి. డ్రైనేజీలు, సిమెంట్ రోడ్ల పేరు చెప్పి పర్మిషన్లు పొందుతున్న కొందరు కేటుగాళ్లు, ఆ ఇసుకను నిర్మాణ ప్రాంతాలకు కాకుండా నేరుగా ప్రైవేటు వెంచర్లకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు తరలిస్తున్నారు. ఒక ట్రాక్టర్ ఇసుకకు అనుమతి పొంది, పది ట్రాక్టర్లను దొంగదారిలో తరలిస్తున్నా పట్టించుకునే నాథుడే లేడు. ఏప్రిల్ 15వ తేదిన పట్టణంలో అమృత్ 2.0 స్కీంలో భాగంగా నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ నిర్మాణం కోసం 100 ట్రాక్టర్ల ఇసుక అవసరం అవుతుందని భూపాలపల్లి మున్సిపాలిటీ కమీషనర్ చిట్యాల తహాసిల్దార్‌కు రిక్వెస్ట్ లేటర్ రాయడం జరిగింది. అదికూడా ఇసుక కోసం పర్మిషన్లు ఇవ్వోద్దంటూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలనుసారం కలెక్టర్ రాహుల్‌శర్మ ఇచ్చిన ఇచ్చిన ఆదేశాలను భేఖాతరు చేస్తూ కమీషనర్ తహసిల్దార్ కు లేటర్ రాయడం రాజకీయ శక్తులు బలంగా చక్రం తిప్పినట్లు సమాచారం. కేవలం కమీషనర్ రాసిన రెక్వెస్ట్ లేటర్‌తో వందలాది ట్రిప్పుల ఇసుకను అక్రమంగా తరలించినట్లు సమాచారం. ఇలాంటి పదుల సంఖ్యలో లేటర్లను కమీషనర్ జారీ చేసినట్లు సమాచారం. కమీషనర్ రెక్వెస్ట్ లేటర్‌పై తహాసిల్దార్ ఎటువంటి అనుమతులు ఇవ్వకుంటానే ఇసుకను తరలించుకుపోతుంటే చర్యలు తీసుకోవాల్సిన ఖాకీలు, రెవెన్యూ అధికారులు చేష్టలుడిగి చూస్తుండటం పలు అనుమానాలకు తావు ఇస్తుంది.

**చోద్యం చూస్తున్న యంత్రాంగం**

పట్టపగలే మున్సిపాలిటీలోనే ఇసుక ట్రాక్టర్లు పక్కదారి పడుతున్నా అధికారులు కళ్ళు మూసుకుని కూర్చున్నారా? లేక వాటాలు అందుతున్నాయా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన సీనరేజ్ రుసుములను ఎగవేస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ దందా చేస్తున్నారు. మున్సిపల్ కాంట్రాక్టర్లు, కొంతమంది కీలక అధికారులు కుమ్మక్కై ఈ దందాను ఒక వ్యవస్థీకృత నేరంగా మార్చేశారు. సివిల్ పనుల నాణ్యతను పర్యవేక్షించాల్సిన ఇంజనీరింగ్ విభాగం సైతం ఇసుక లెక్కల మామూళ్ల మత్తులో జోగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కలెక్టర్ రాహుల్‌శర్మ వెంటనే కలుగజేసుకొని మునిసిపాలిటీ కేంద్రంగా జరుగుతున్న అక్రమ ఇసుక దందాకు అడ్డుకట్టవేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ఉప్పల్‌లో వైభవంగా హనుమత్ సమేత సీతారాముల శోభాయాత్ర

**కమలాపూర్: ప్రభాతవార్త.**

హనుమకొండ జిల్లా, కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో, హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం నిర్వహించిన శ్రీ హనుమత్ సమేత సీతారామచంద్ర స్వామి దివ్య శోభాయాత్ర కన్నులపండువగా సాగింది. శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి మంగళవాయిద్యాల నడుమ ప్రారంభమైన ఈ యాత్ర, పూలమాలలు, విద్యుత్ దీపాలతో అద్వితీయంగా అలంకరించిన రథంపై కొలువుదీరిన సీతారామలక్ష్మణ, హనుమంతుల ఉత్సవ విగ్రహాలతో పురవీధుల గుండా ముందుకు కదిలింది. భక్తుల కోలాట నృత్యాలు, భజన బృందాల సంకీర్తనలు, యువకుల "జై శ్రీరామ్, జై హనుమాన్" నినాదాలతో ఉప్పల్ గ్రామం మొత్తం రామనామ స్మరణతో మార్మోగింది. మహిళలు మంగళహారతులతో స్వామివారికి స్వాగతం పలుకగా, యువత కాషాయ జెండాలతో యాత్రకు నూతన శోభ తీసుకొచ్చారు. అంగరంగ వైభవంగా సాగిన ఈ శోభాయాత్ర శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం వద్దకు చేరుకోవడంతో పరిసమాప్తమైంది. గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామంలో ఎక్కడ చూసినా భక్తి పారవశ్యం కనిపించింది.



## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

**ఆత్మకూరు, ప్రభాతవార్త మే 2:**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం భాగంగా శనివారం ఆత్మకూరు గ్రామంలోని రైతు వేదికలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఏప్రిల్ 27 నుండి మే 22 వరకు వ్యవసాయ శాఖ సహకారంతో కొనసాగుతోంది. ఈ సందర్భంగా వరంగల్ వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ కోటా శివకృష్ణ, నరేందర్ జన్ను పాల్గొని రైతులకు పంటల ఎరువుల యాజమాన్యంపై వివరించారు. యూరియా అధిక వినియోగం వల్ల నేల నాణ్యత తగ్గి దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడుతుందని డాక్టర్ శివకృష్ణ తెలిపారు. సమతుల్య ఎరువుల వినియోగం ద్వారా సుస్థిర ఆదాయం సాధ్యమని చెప్పారు. నరేందర్ జన్ను మాట్లాడుతూ నేల ఆరోగ్య పరీక్షలకు పంట అవశేషాలను కాల్చకుండా భూమిలో కలిపి దున్నాలని, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయం, సమర్థవంతమైన నీటి యాజమాన్యంతో అధిక దిగుబడులు సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి సౌమ్య, వ్యవసాయ కళాశాల విద్యార్థులు ఆదిత్య, గణేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు




## రైతుల భద్రత ప్రభుత్వానికి ప్రాధాన్యం

**ఏనుమాముల మార్కెట్ లో సీసీ కెమెరాలు ప్రారంభం**
**పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**
**వరంగల్ సిటీ మే2 ప్రభాతవార్త**

ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో 120 సీసీ కెమెరాల ను రాష్ట్ర అటవీ, పర్యా వరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మార్కెట్‌లో జరిగే లావాదేవీలు పూర్తిగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఉండేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రైతులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. రైతుల భద్రత, పారదర్శకత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ రైతును రాజుగా నిలబెట్టడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎవరూ అధైర్యపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలని మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లోని సామాగ్రి దగ్ధం
### - రెండులక్షల ఆస్తి నష్టం
### - రోడ్డున పడ్డ దంపతులు

దేవరుప్పుల, మే 2 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన పోరండ్ల సత్తయ్య-అంజమ్మ దంపతుల ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో శనివారం దగ్ధమైంది. గ్రామసర్పంచ్ బస్వ ఎలేంద్ర వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం... సత్తయ్య-అంజమ్మ దంపతులు వ్యవసాయ పనుల కోసంవెళ్లగా, ఇంట్లో షార్ట్‌సర్క్యూట్‌తో సామాగ్రి దగ్ధమవుతూ మంటలు లేస్తుండగా ఇరుగుపొరుగు వారు చూడడంతో పెను ప్రమాదం తప్పిందన్నారు. దీంతో గ్రామస్తులు స్పందించి నీళ్లచల్లి మంటలను ఆర్పివేశారన్నారు. ఘటన విషయమై సత్తయ్య దంపతులకు సమాచారం ఇవ్వగా వ్యవసాయ బావివద్ద నుంచి తిరిగివచ్చి చూడగా ఇంట్లోని సామాగ్రి పూర్తిగా ధ్వంసమైపోయింది. ఘటనలో దుస్తులతోపాటు నిత్యవసర సరుకులు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ఐతే ఇంట్లో గ్యాస్ సిలిండర్ ఉండగా, స్థానికులు మంటలను ఆర్పివేయడంతో అది పేలకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. సుమారు రెండు లక్షల రూపాయలమేర ఆస్తినష్టం జరిగినట్లు సర్పంచ్ వెల్లడించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి ఆర్థికసాయం అందించి సత్తయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని సర్పంచ్ ఎలంద్ర వెంకన్న కోరారు. అదేవిధంగా ఇల్లుపూర్తిగా కాలిపోవడంతో నివాసం లేక సత్తయ్య కుటుంబం రోడ్డున పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రెండవ విడతలో సత్తయ్య కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సర్పంచ్ కోరారు.

## మైనింగ్ వద్దు.. లక్ష్మీనరసింహుడి గుట్ట ముద్దు..
### - రైతుల జీవనోపాధిని దెబ్బతీసే తవ్వకాలు ఆపాలి
### - బీఆర్ఎస్ జిల్లా నాయకులు సుందర్‌రాంరెడ్డి



దేవరుప్పుల, మే 2 ప్రభాతవార్త :

మైనింగ్ వద్దు.. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి గుట్ట ముద్దు అని బిఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి అన్నారు. దేవరుప్పుల మండలం లకవత్‌తండా వద్ద వాన కొండయ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్టలో అక్రమమైనింగ్ తవ్వకాలు జరుగుతుండగా ఆ ప్రాంత ప్రజలతోపాటు మండల బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆ ప్రాంతాన్ని ఆయన శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల జీవనోపాధిని దెబ్బతీసే తవ్వకాలను వెంటనే ఆపాలని ఆయన నిరసన వ్యక్తంచేస్తూ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హయాంలో వానకొండయ్యగుట్టలో అక్రమ తవ్వకాలు జరుగుతుండగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి చోద్యం చూస్తున్నారన్నారు. వాన కొండయ్య గుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవుడికి అతి సమీపంలో తవ్వకాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. అక్రమ తవ్వకాల వల్ల సాగు భూములు పాడవుతున్నాయని, పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోందని రైతులు ఆందోళన వ్యక్తంచేశారు. అక్రమ తవ్వకాలను ఆపకపోతే గ్రామస్తులు రైతులతో కలిసి రహదారిపై ధర్నా, రాస్తారోకోలతో పాటు నిరసనలు ఉధృతం చేస్తామని ఆయన తెల్పివెప్పారు. వాన కొండయ్య గుట్టను కాపాడడంకోసం తమ బిఆర్ఎస్ పార్టీ రైతులు, ఆ ప్రాంత పరిసర గిరిజన తండాల ప్రజలకు అండగా నిలబడుతుందన్నారు. వెంటనే కాంట్రాక్టర్ గుడారాలు ఖాళీ చేసి వెళ్ళిపోవాలని ఆయన హెచ్చరించారు. సంబంధిత జిల్లా కలెక్టర్ ప్రాంత రైతాంగాన్ని, లక్ష్మీనరసింహస్వామిని దృష్టిలో ఉంచుకొని వెంటనే అనుమతులను రద్దు చేయాలని కోరారు. వాన కొండయ్య గుట్టను అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో ఆయనతోపాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆ ప్రాంత గ్రామాల గిరిజన తండాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం

దుగ్గొండి, మే 2, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిరుపేదలకు వరం లాంటివని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో శనివారం జటబోయిన రజిత స్వామి ఇందిరమ్మ నూతన గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ గృహాలు నిరుపేదలకు వరం లాంటివన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరచాలన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం పాటుపడాలన్నారు. ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి అవగాహన పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చుక్క రమేష్, నాయకులు ఒలిగె నర్సింగరావు, బూర్గ రవీందర్, ముత్యాల కుమారస్వామి, కొత్తకొండ రవివర్మ, కొల్లూరి సుమంత్, మట్ట స్వామి, బొమ్మినేని భరత్‌రెడ్డి, సాంబయ్య, జన్ను గోవర్ధన్, కంచరకుంట్ల నర్సింహారెడ్డి, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, చెన్నూరి నర్సింహారెడ్డి, దామోదర్‌రెడ్డి, కొమ్మాల మల్లన్న, ఇజ్జగిరి రాజన్న, రవి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి, మే 2, ప్రభాతవార్త



క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని స్థానిక ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని మైసంపల్లి గ్రామానికి చెందిన వేముల రఘువీర్ కూతురు హాసిని నెక్కొండలో టీజీఆర్ఎస్‌లో చదివి ఇటీవల పదో తరగతి వార్షిక పరీక్షల్లో 577 మార్కులు సాధించినందుకు స్థానిక ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుకున్న గమ్యం నెరవేరాలంటే నిరంతరం శ్రమించాలన్నారు. చదువుకు పేదరికం అడ్డుకాదన్నారు.

## ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి



కొడకండ్ల, మే 2 ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు ఉపాధికోసం కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలుచేస్తున్న ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుమ్మలబండ తండా సర్పంచ్ గుగులోత్ వీరేష్‌నాయక్ తండా వాసులను కోరారు. గుమ్మలబండ తండ గ్రామంలో ఉపాధిహామీ పథకం పనికి రావాలని గత నెలరోజులుగా అధికారులు చెప్తున్నా వ్యవసాయ పనులు ఎక్కువ ఉన్నాయని తెలుపుతూ కూలీలు ఉపాధిహామీ పనికి రాలేకపోయారు. అందువల్ల శనివారం ఉదయం 7గంటల నుండి గ్రామ సర్పంచ్ గూగుల్ వీరేష్ నాయక్ మోటివేషన్ ప్రక్రియలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ఉపాధి హామీ కూలీలు పనికి రావాలని, గడపగడప తిరుగుతూ బొట్టుపెట్టి ఆహ్వానించారు. దీంతో తండావాసులు పనికి రావడానికి సుముఖత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో నరిగె కుమారస్వామి, మేట్ హరిలాల్ నాయక్, కూలీలు పాల్గొన్నారు.

## వైన్స్‌పక్కన వ్యక్తి మృతి

జనగామ టౌన్, మే 2 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని దుర్గా సింధూవైన్స్ పక్కన కదారి సత్తయ్య అనే రిక్షానడిపే వ్యక్తి రాత్రిసమయంలో మద్యం అధికంగా సేవించి అక్కడే పడిపోయి మృతిచెందాడు. కాగా, ట్రాఫిక్ పోలీసులు 108 అంబులెన్స్ ద్వారా మృతదేహాన్ని జిల్లా ఆస్పత్రిలోని మార్చురికి తరలించినట్లు తెలిపారు. ఐతే కదారి సతనతయ్య లింగాలఘణపురం మండలం నెల్లుట్ల గ్రామ వాసిగా, అతడికి ఎవరూ లేరని, అనాథ అని తెలిసింది.



## నేరాలు-దారుణాలు

## రాజకీయ లబ్ధికోసమే మాజీ ఎమ్మెల్యే ఆరాటం

చెన్నారావుపేట, మే 2, ప్రభాతవార్త



మాటి మాటికి రైతుల పేరుతో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి రాజకీయ లబ్ధికోసం ఆరాట పడుతున్నాడని సొసైటి మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రం చెన్నారావుపేటలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వానికంటే దీటుగా కాంగ్రెస్ ప్రభుత్వం మెరుగైన పాలన అందిస్తుందన్నారు. రైతులు పండించిన సన్న ధాన్యానికి బోనస్ ఇస్తున్న ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాధవరెడ్డి రైతులకు అండగా నిలుస్తున్నారన్నారు. ధాన్యం కాంటాలు వేగవంతం చేయిస్తూ రైతులకు భరోసా ఇస్తున్నాడన్నారు. రైతులకు అండగా నిలవాల్సిన మాజీ ఎమ్మెల్యే వారి పట్ల కపట ప్రేమ చూపిస్తున్నాడన్నారు. ప్రకృతి కన్నెర్ర చేయడంతో రైతులు నష్టపోవాలని ప్రభుత్వాన్ని అబాసు పాలు చేయడమే పనిగా పెట్టుకున్నాడన్నారు. ఇలాంటి కుటిల ప్రయత్నాలు మంచివి కావన్నారు. రాజకీయాలు పక్కనపెట్టి అందరు రైతులకు అండగా నిలువాలన్నారు.

## ఫర్టిలైజర్స్ అసోసియేషన్ నూతన కమిటి ఎన్నిక







చెన్నారావుపేట, మే 2, ప్రభాతవార్త

ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్ సీడ్స్ అసోసియేషన్ నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బుర్రి యాదగిరి, వీరమల్ల శ్రీనివాసరెడ్డి అలాగే అధ్యక్షులుగా లింగాల సూరయ్య ఉపాధ్యక్షులుగా రాకం దేవేందర్, కార్యదర్శిగా అంబాల క్రాంతికుమార్‌లు ఎన్నికయ్యారు. అలాగే సలహాదారులుగా ఎండి జానిమియా, ఎండి.రహమతుల్లా, కద్దూరి విజేందర్, జిల్లా కమిటీ సభ్యులుగా గుండం రామకృష్ణ, కమిటీ సభ్యులుగా పాపికొండ కోటి, బీరవేని రవీందర్, దారావత్ శోభన్, మేడి కమల్‌గౌడ్, కాసాని మహేందర్‌లు ఉన్నారు.

## నివాళులు అర్పించిన కురుమ సంఘం బాధ్యులు



చెన్నారావుపేట, మే 2, ప్రభాతవార్త

మండలంలోని అమీనాబాద్ గ్రామంలో అమ్ము చిరంజీవి అనే మృతి పట్ల కురుమ కుల సంక్షేమ సంఘం బాధ్యులు నివాళ్లర్పించారు. డివిజన్ సభ్యుడైన చిరంజీవి శనివారం ఛాతిలో నొప్పి రావడంతో అకస్మాత్తుగా మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న నర్సంపేట డివిజన్ కురుమ కుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు అమ్ము రాజేష్, నాయకులు అల్లి రవి, ఖానాపురం మండల అధ్యక్షుడు పోతరాజు కుమారస్వామిలు గ్రామానికి చేరుకొని చిరంజీవి మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు. మృతదేహంపై పూలమాల వేసి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అకస్మాత్తుగా మృతిచెందడం విచారకరమన్నారు. వీరి వెంట సంఘ సభ్యులు మరాటి రాజు, మేడి రమేష్, సిద్దెన రమేష్, మరాటి సంపత్, మరాటి రవి, తదితరులు ఉన్నారు.




# దళారులను నమ్మి మోసపోవద్దు

**మద్దతు ధరకే ధాన్యం విక్రయించాలి**

**జిల్లా సహకార అధికారి వాల్యా నాయక్**

కాటారం, మే 2, ప్రభాతవార్త

కాటారం మండలంలో ధాన్య కొనుగోలు కేంద్రాల ప్రారంభంచివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందిజిల్లా సహకార అధికారి వాల్య నాయక్, ఏఎంసీ చైర్పర్సన్ పంతకాని తిర్మల సమ్మయ్య అన్నారు. రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని మధ్య దళారులకు విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా సహకార అధికారి వాల్య నాయక్ మరియు కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పంతకాని తిరుమల సూచించారు. శనివారం కాటారం మండలంలోని కాటారం, కొత్తపల్లి,



శంకరంపల్లి, మరియు దన్నవాడ ధాన్య కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి వారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన కనీస మోలిక వసతులను కల్పించామని పేర్కొన్నారు. ధాన్యం విక్రయించిన అనంతరం రైతు ఖాతాల్లో నగదు జమ అయ్యే వరకు సంబంధిత వ్యవసాయ మరియు సహకార శాఖాధికారులు పూర్తి బాధ్యత వహిస్తారని వారు హామీ ఇచ్చారు. దళారుల మాటలు నమ్మి తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్మి నష్టపోవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో మండల పిఏసిఎస్ ప్రత్యేక అధికారి రాజు, సీఈవో ఎడ్ల సతీష్, కాటారం సర్పంచ్ పంతకాని సడవలి, శంకరంపల్లి సర్పంచ్ అజ్మీర కిషన్ నాయక్, ధన్వాడ సర్పంచ్ చీటూరి మహేష్ కుమార్, కొత్తపల్లి సర్పంచ్ అరుణ స్వామిలు తమ పరిధిలోని కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు, ఉపసర్పంచులు బాణయ్య, అశోక్, వార్డు సభ్యులు, పిఏసిఎస్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ యూనిట్ల ఎంపికకు ఇంటర్వ్యూలు

**ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలి**

**ఎంపీడీఓ సాయిపవన్**

పలిమెల, మే 2, ప్రభాత వార్త :

202526 ఆర్థిక సంవత్సరానికి గాను ఎస్సీ కార్పొరేషన్ కింద మంజూరైన యూనిట్లకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా పలిమెల మండల కమిటీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సాయిపవన్ తెలిపారు. ఈ మేరకు తేది 04.05.2026 న ఉదయం 11.00 గంటలకు పలిమెల గ్రామపంచాయతి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరూ తమ అసలు ధృవీకరణ పత్రాలతో హాజరుకావాలని సూచించారు. ఇంటర్వ్యూల అనంతరం అర్హులైన అభ్యర్థుల జాబితాను మండల కమిటీ సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు సమయానికి హాజరై అవసరమైన అన్ని పత్రాలను సమర్పించాలని అధికారులు సూచించారు.

## ఉపాధి హామీ పనుల్లో లక్ష్యాలను అధిగమించాలి

**ఎంపీడీఓ సాయిపవన్**

పలిమెల, మే 02, ప్రభాత వార్త :



మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఉపాధి హామీ పథకంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి సాయిపవన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏపీఓ రాజయ్య, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మరియు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీఓ సాయిపవన్ మాట్లాడుతూ, మండలంలోని ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కూలీలకు అవసరమైన వసతులు కల్పించాలని, పని అడిగిన ప్రతి కూలీకి ఉపాధి కల్పించడమే లక్ష ్యంగా పనిచేయాలని సూచించారు. మస్టర్ల నమోదులో పారదర్శకత పాటించాలని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. అనంతరం ఏపీఓ రాజయ్య మాట్లాడుతూ, ఫీల్డ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో కూలీలకు అవగాహన కల్పించి పనుల నాణ్యతను పర్యవేక్షి ంచాలని కోరారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సాంకేతిక సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## గణపురం కేజీబీవీ స్కూల్ లో మెరిసిన ఆణిముత్యం శ్రీజ

గణపురం, మే 2, ప్రభాతవార్త

గణపురం కస్తూర్బా బాలికల విద్యాలయం లో, పదవ తరగతి పరీక్షలో, 545 మార్కులు,సాధించిన సుదగాని రమేష్ మానస గార్ల, పుత్రికైన శ్రీజ,కు కేజీబీవీ స్కూల్ టీచర్స్ ఆడెపు చంద్రకళ,శెనిగరపు సునీత గార్లు, శ్రీజ తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించరని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు.



## కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నేడు ప్రజావాణి

కాటారం, మే 2, ప్రభాతవార్త

ప్రజల సమస్యల తక్షణ పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం నేడు (సోమవారం) కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్నారు. కాటారం ఇంచార్జ్ సబ్ కలెక్టర్ హరికృష్ణ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. నేడు సోమవారం ఉదయం 10:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం మధ్యాహ్నం 1:00 గంటల వరకు కొనసాగుతుంది. ఈ ప్రజావాణిలో మండల స్థాయి అధికారులు అందరూ విధిగా పాల్గొనాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే వినతులను ఎప్పటికప్పుడు స్వీకరించి, వాటిని సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.కాటారం డివిజన్ పరిధిలోని ప్రజలు తమ వ్యక్తిగత లేదా సామాజిక సమస్యలపై విన్నవించుకోవడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరారు. దరఖాస్తుదారులు తమ వినతులకు సంబంధిత ఆధార్ కార్డు, ఇతర ఆధార పత్రాలను జతచేసి నేరుగా హాజరు కావాలని తెలిపారు. భూ సంబంధిత సమస్యలు, సంక్షేమ పథకాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు తదితర ఏవైనా ఫిర్యాదులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావచ్చని పేర్కొన్నారు.

## మహారాష్ట్ర మంత్రికి ఘన సన్మానం

మహదేవపూర్, మే 2, ప్రభాతవార్త



మహారాష్ట్ర మంత్రి, ఆహేరి ఎమ్మెల్యే ధర్మారావు బాబా ఆత్రంను ఆదివాసీ నాయకులు ఘనంగా సన్మానించారు. మహదేవపూర్‌లో నిర్వహించిన మాడ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్న సందర్భంగా ఈ సత్కార కార్యక్రమం జరిగింది. ఆదివాసీల సంక్షేమం మరియు హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్న మంత్రి ధర్మారావు బాబా ఆత్రం సేవలను కొనియాడుతూ ఆదివాసీ సంఘాల ప్రతినిధులు ఆయనకు జ్ఞాపికను అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి, ముఖ్యంగా అహేరి నియోజకవర్గ పరిధిలోని సమస్యల పరిష్కారానికి మంత్రి చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఆదివాసీ ప్రజలు పాల్గొని మంత్రికి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో తుడుందెబ్బ సీనియర్ నాయకులు కుమార్ ఆదివాసీ, కాలనేని రాములు, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు మడే సత్యనారాయణ, గావిడి కొమ్మయ్య, బోగిరి సమ్మరాజు, బల్ల రాజేష్ తదితర ఆదివాసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ భద్రత వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

కాటారం, మే 2, ప్రభుతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాటారం మండల కేంద్రంలోని గారేపల్లి అంబేద్కర్ కూడలి వద్ద విద్యుత్ భద్రత వారోత్సవాలకు సంబంధించిన ప్రత్యేక పోస్టర్‌ను శనివారం విద్యుత్ శాఖ కాటారం డివిజనల్ ఇంజినీర్ నాగరాజు ఆవిష్కరించారు. విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ ప్రచార పోస్టర్‌ను ప్రజలకు అవగాహన కలిగించే ఉద్దేశంతో ప్రదర్శించారు.

**కూలర్లలో నీరు నింపేటప్పుడు జాగ్రత్త...**

కూలర్లు కరెంట్ స్విచ్ ఆన్‌లో ఉన్నప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ అందులో నీరు పోయవద్దని డివిజనల్ ఇంజినీర్ నాగరాజు స్పష్టంగా సూచించారు. కూలర్ పనిచేస్తున్న సమయంలో నీటిని నింపడం వల్ల విద్యుత్ షాక్ వచ్చే ప్రమాదం ఉండటమే కాకుండా, ఫ్యాన్ మోటార్, ఇతర ఎలక్ట్రానిక్ భాగాలు దెబ్బతినే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. అందువల్ల నీరు తగ్గినప్పుడైనా ముందు కరెంట్ స్విచ్ ఆఫ్ చేసి తర్వాతే చల్లని నీటిని నింపాలని సూచించారు. ఇళ్లలో, పొలాల్లో విద్యుత్ సురక్షి త పద్ధతులుఇళ్లలోని సర్వీస్ వైర్లు, మీటర్లు, స్విచ్‌బోర్డుల్లో జాయింట్‌లు



లేకుండా తనిఖీ చేసుకోవాలని డిఈ నాగరాజు సూచించారు. ఇళ్లలో దుస్తులు ఆరబెట్టే సమయంలో మేకులతో కొట్టి విద్యుత్ వైర్లకు చుట్టడం వల్ల తీవ్ర విద్యుత్ షాక్ వచ్చి ప్రాణాంతక సంఘటనలు జరిగిన ఉదంతాలను గుర్తు చేశారు. వ్యవసాయ పంప్‌సెట్లు, బోరుబావుల వద్ద కూడా జాయింట్‌లు లేని ప్రమాదం రహిత వైరింగ్ ఉండాలని ప్రత్యేక ఆదేశాలు ఇచ్చారు. స్విచ్‌బోర్డులు, గాలిపటాలు, సెల్‌ఫోన్ చార్జింగ్ నియమాలుపిల్లలు ఆడుకునే సమయంలో స్విచ్‌బోర్డులు వారికి అందకుండా గది పైభాగంలో బిగించాలని డివిజనల్ ఇంజినీర్ కోరారు. బహిరంగ ప్రదేశాల్లో మాత్రమే గాలిపటాలను ఎగురవేయాలని సూచించారు. సెల్‌ఫోన్‌ను చార్జింగ్‌లో ఉంచి నేరుగా వాడుతూ మాట్లాడకూడదని, లూజ్‌గా ఉన్న వైర్లు, పగిలిన కనెక్షన్లు కనిపిస్తే వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని ప్రజలను కోరారు. నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ టోల్‌ఫ్రీ నెంబర్ 1912కు ఏదైనా సమస్య ఉంటే వెంటనే ఫిర్యాదు చేయాలని స్పష్టం చేశారు.

**హార్వెస్టర్లు, విద్యుత్ వైర్లు – ప్రత్యేక జాగ్రత్తలు....**

పంటల కోత సమయంలో హార్వెస్టర్‌లను వాడేటప్పుడు విద్యుత్ వైర్లతో అవి తగ్గకుండా అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలని డిఈ నాగరాజు సూచించారు. గ్రామంలో ఏ కారణం వల్లనైనా విద్యుత్ లూజ్ వైర్లు, ప్రమాదకరమైన కోణాల్లో ఉన్న లైన్లు కనిపిస్తే వాటిని కళ్లుమూసుకుని వెళ్లకుండా, వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రత్యేకంగా సూచించారు. విద్యుత్ భద్రత వారోత్సవాల ప్రచారం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించే దిశగా అవగాహన పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ కాటారం డివిజనల్ ఇంజినీర్ నాగరాజుతో పాటు ఏడిఈ రమేష్, లైన్ ఇన్‌స్పెక్టర్ మద్ది కిరణ్‌కాంత్, లైన్‌మెన్ శ్రీనివాస్, అసిస్టెంట్ లైన్‌మెన్ శ్రీనివాస్, సిబ్బంది చంద్రశేఖర్, శ్రీధర్‌రెడ్డితో సహా స్థానిక రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## కేయూ మహిళ హాస్టల్‌లో మౌలికవసతులు కల్పించాలి



**"ఎడ్యుకేషన్ కేయూ, మే 2 ప్రభాతవార్త :**

కాకతీయ యూనివర్సిటీ మహిళ హాస్టల్ లాంప్ నుండి పరిపాలన భవనంముందు వరకు ర్యాలీతీసి అనంతరం పరిపాల భవనం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యు హన్మకొండ జిల్లా అధ్యక్షులు వంశీకృష్ణ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో మహిళా హాస్టల్స్‌లో అనేక సమస్యలు తాండవిస్తున్నాయి కానీ సంబంధిత హాస్టల్ జాయింట్ కలెక్టర్ గాని, డైరెక్టర్ ఎవరు కూడా కనీసం వాటిని పరిశీలించి హాస్టల్ దగ్గరికి వచ్చి సమస్యలు తెలుసుకొని సమస్యలు పరిష్కారానికి కనీసం దారి చూపెట్టడం లేదన్నారు. అంతే కాకుండా ఒక మహిళా హాస్టల్లో తాగునీరులేదని వాడుకోవడానికి నీళ్లు లేవని హాస్టల్ జాయింట్ డైరెక్టర్‌కి తెలిపితే నీళ్లు లేకుంటే నేనేం చేయాలి పక్కా హాస్టల్ నుండి బిందెలతో మోసుకొండి అని తాను బెదిరిస్తూ సమాధానం చెప్పడానికి హాస్టల్‌పై వాళ్లకు ఏమాత్రం శ్రద్ధ ఉందో మనకు అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా యూనివర్సిటీ అధికారులు స్పందించి మహిళా హాస్టల్స్‌లో సమస్యలు పరిష్కారానికి దారి చూపాలని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శివ, ఆదర్శ్ యూనివర్సిటీ నేతలు మాధురి, శ్రావణి, శర్వాణి, రచన, లావణ్య, త్రివేణి తదితరులు హాజరయ్యారు.

## విద్యార్థులు నాయకులుగా ఎదగాలి

**"ఎడ్యుకేషన్ కేయూ, మే 2 ప్రభాతవార్త :**

"విద్యార్థులు నాయకులుగా ఎదగాలి" అని కేయూ రిజిస్ట్రార్ ప్రొ. వి.రామచంద్రం అన్నారు. కాకతీయ యూనివర్సిటీ డీన్ స్టూడెంట్ అఫైర్స్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ బోర్డ్, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల సహకారంతో నిర్వహించిన "కేయూ యువజన క్రీడోత్సవాలు - 2026" బహుమతుల ప్రధాన కార్యక్రమం శనివారం కేయూ సెనేట్ హాల్‌లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ప్రొ.వి.రామచంద్రం విద్యార్థులకు ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందిస్తాయని, ఇవి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, సమన్వయాన్ని నేర్చుకోవాలని ఆయన సూచించారు. డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొ.ఇస్తారి మామిడాల కార్యక్రమ నివేదికను అందజేశారు. ఈ క్రీడోత్సవాల్లో 28 క్రికెట్ జట్లు, 21 వాలీబాల్ జట్లు పాల్గొన్నాయి. అదనంగా ఖోఖో, 400 మీటర్ల పరుగు, 800 మీటర్ల పరుగు పోటీల్లో కూడా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొ.వెంకయ్య, ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీ ప్రిన్సిపాల్ డా.పి.భాస్కర్ విశిష్ట అతిథులుగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో యూత్ వెల్ఫేర్ ఆఫీసర్ డా రాధిక, ఆర్ట్స్ కాలేజీ పీ.ఈ.టి ప్రసాద్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

**గార్ల,మే2,ప్రభాతవార్త:**

రైతులు యూరియా, ఇతర రసాయనిక మందుల వాడకాన్ని తగ్గించాలని కృషి విజ్ఞాన కేంద్రం, ఉద్యానవన శాఖ శాస్త్రవేత్త ఎస్.సుహాసిని కోరారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 99రోజుల ప్రజాపాలనలో శనివారం మండల పరిధి ముల్కనూరు గ్రామంలో రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కర్యాక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త సుహాసిని మాట్లాడుతూ రైతులు యూరియాకు ప్రత్యామ్నాయంగా వర్మీ కంపోస్ట్, పశువుల ఎరువు, కంపోస్ట్, మొక్కల నుండి తీసే నూనెలు, చెక్కలను వాడాలని సూచించారు. వంట అవశేషాలను తగులబెట్టడం వలన నేలలోని సేంద్రియ కార్బన్ తగ్గిపోతుందన్నారు. భూమి ఆరోగ్యాన్ని కాపాడడానికి పిచ్చిరొట్ట ఎరువులను సాగుచేసి నేల సారాన్ని కాపాడాలని రైతులకు పిలుపునిచ్చారు. పంట మార్పిడి ఆయిల్ ఫామ్, కూరగాయాల సాగుపై ఆయిల్‌ఫెడ్, ఫీల్డ్ ఆఫీసర్, జగదీష్ పంట మార్పిడిలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు అందుబాటులో ఉన్న వివిధ ప్రభుత్వ సబ్సిడీ వివరాలను మండల విస్తరణ అధికారులు మేఘన, పూజత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఏఈఓలు, గ్రామ ప్రముఖులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి





**- నేడే నీట్ పరీక్ష నిర్వహణ**
**- అభ్యర్థులు హాల్‌టికెట్‌లోని సూచనలు పక్కాగా పాటించాలి**
**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

**జనగామ టౌన్, మే 2 ప్రభాతవార్త :**

నేడు (ఆదివారం) నీట్ ప్రవేశ పరీక్షకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా పేర్కొన్నారు. శనివారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో డీసీపీ రాజమహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా నీట్ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం రెండు పరీక్షాకేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాకేంద్రంలోని ఏబీవీ డిగ్రీ కళాశాలలో 408మంది, పెంబర్తిలోని మహాత్మా జ్యోతిరావు ఫూలే రెసిడెన్షియల్ పాఠశాలలో 158మందితో కలిపి మొత్తం 566 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. అలాగే రెండు పరీక్షకేంద్రాల్లో మొత్తం 48మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. పరీక్షాకేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, వైద్యశిబిరం వంటి మౌళికసదు పాయాలు కల్పించామన్నారు. సీసీకెమెరాల పనితీరును సరిచూసుకోవాలన్నారు. పరీక్షను పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. అభ్యర్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలవద్ద భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలన్నారు. బయోమెట్రిక్ విధానం సరిగా చేపట్టాలని, ప్రతీఅభ్యర్థిని క్షుణ్ణంగా పరిశీలించాకే పరీక్ష హాలుకు అనుమతించాలన్నారు. అలాగే హాల్ టికెట్ల ను జాగ్రత్తగా పరిశీలించి, అభ్యర్థులను కేంద్రంలోపలికి అనుమతించాలన్నారు. అభ్యర్థులు పరీక్ష సమయానికి ముందుగానే చేరుకోవాలని, పరీక్షకేంద్రంలోకి సెల్‌ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని సూచించారు. ఆయాకేంద్రాల వద్ద 144సెక్షన్ అమల్లో ఉంటుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఉండాలన్నారు. అదేవిధంగా ప్రశ్న, జవాబు పత్రాలను ఎస్కార్ట్‌తో నిర్దేశిత ప్రదేశాలకు చేర్చాలన్నారు. సమీక్ష సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, ఘనపూర్ (స్టేషన్), వర్ధన్నపేట ఏసీపీలు, ఇతర పోలీసు అధికారులు, నీట్ సిటీ కోఆర్డినేటర్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర

**ఎడ్యుకేషన్ కేయూ, మే 2 ప్రభాతవార్త :**



పేద విద్యార్థులకు చెల్లించే ఫీజులభారాన్ని తగ్గించుకోవటానికి ప్రభుత్వం తన బాధ్యతలనుండి తప్పించుకోవడానికే జీవో నెంబర్-7ని విడుదలచేసి డిబిటి ద్వారా ఫీజు రియంబర్స్మెంట్ ని విద్యార్థి ఖాతాకే జమ చేస్తామని ప్రభుత్వం చెబుతుందని ప్రజావేదిక రాష్ట్ర చైర్మన్ తిరునహరి శేషు అభిప్రాయం వ్యక్తంచేశారు. ఫీజు రియంబర్స్మెంట్ పథకం వలన లక్షలాదిమంది పేద విద్యార్థులు అనేక ప్రొఫెషనల్ కోర్సులలో చేరి విద్యను అభ్యసించే అవకాశం దక్కింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాటి ప్రభుత్వం నేటి ప్రభుత్వం విద్యార్థులకు సకాలంలో ఫీజు రియంబర్స్మెంట్ చేయకుండా ఫీజుల భారాన్ని తగ్గించుకోవడానికి అనేక నిబంధనలు ఆంక్షలు పెట్టి పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు చేస్తున్నాయని అభిప్రాయపడినారు. ప్రభుత్వం పెడుతున్న ఈ నిబంధన వలన ముందుగా అడ్మిషన్ సమయంలోనే విద్యార్థి ఫీజు చెల్లించాలి కాబట్టి ఫీజు కట్టలేని విద్యార్థులు నష్టపోయే అవకాశం ఉంది కాబట్టి బకాయిలు లేకుండా ప్రతీసంవత్సరం విద్యార్థుల ఖాతాకి ఫీజులు జమ చేస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వగలదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తీసుకొస్తున్న ఈ పద్ధతి వలన విద్యార్థులపై ఫీజులభారం మోపి ప్రభుత్వం తన బాధ్యతను నుండి తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఎలాంటి ఆంక్షలు లేకుండా బీసీ విద్యార్థులకు కూడా పూర్తిగా ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తామనే హామీని కూడా ఈ ప్రభుత్వం అటకెక్కించిందని విమర్శించారు.

## నేడే నీట్ పరీక్ష

**మహబూబాబాద్ టౌన్,మే2,ప్రభాతవార్త:**

నేషనల్ ఎలిజిబిలిటి కమ్ ఎంట్రన్స్ టెస్ట్ పరీక్ష నేడు మహబూబాబాద్‌లో జరుగనున్నట్లు జిల్లా కలెక్టర్ శనివారం తెలిపారు. పట్టణంలోని బస్టాండ్ సమీపం టిజిఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ పాఠశాలలో ఏకైక పరీక్ష కేంద్రంగా కేటాయించినట్లు ఈ పరీక్షకు 476మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఇస్తారని, తర్వాత ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరని పెర్కొన్నారు. అభ్యర్థులు తమ అడ్మిడ్‌కార్డుపై పోస్టకార్డు సైజ్ ఫొటో అతికించి తీసుకరావాలని, ఒరిజినల్ గుర్తింపు కార్డును తప్పని సరిగా వెంట తెచ్చుకోవాలని తెలిపారు. మొబైల్ ఫోన్, బ్లూటూత్ పరికరాలు, వాచీలు, క్యాలిక్యులేటర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమ తించబడవని, కేవలం వాటర్ బాటిల్ మాత్రమే వెంట తెచ్చుకోవాలని సూచించారు. అభ్యర్థులు నిర్ణీత డ్రెస్‌కోడ్‌ను కచ్చితంగా పాటించాలని, డాక్యుమెంట్ వెరిఫికేషన్, ప్రీ స్క్రీనింగ్ ప్రకియ దృష్ట్యా అభ్యర్థులు గడువు సమయం కంటే ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్షకు పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినం దన్నారు. పరీక్ష వ్రాస్తున్న అభ్యర్థులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.

## దొంగతనం కేసులో ఇద్దరు అరెస్ట్

**బయ్యారం,మే2,ప్రభాతవార్త:**

బయ్యారంలోని జగ్గుతండా పంచాయతీ పరిధిలో దొంగతనం కేసులో ఇద్దరిని అరెస్ట్ చేసి వారి నుండి బంగారం స్వాదీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రవీందర్ తెలిపారు. కొమ్మర విజయ తాళం వేసిన ఇంటిలో అదే గ్రామానికి చెందిన కుమ్మరి అరుణ్(22), కుమ్మరి సాయి(19) అనే ఇద్దరు వ్యక్తులు గత నెల 28న అర్ధరాత్రి సమయంలో ఇంటి తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు దొంగలించినట్లు తెలిపారు. బాధితుల పిర్యాదు మేరకు ఎస్సై ప్రశాంత్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులను పట్టుకొని దొంగలించిన బంగారంలో పదిహేను గ్రాముల బంగారాన్ని మహబూబాబాద్ సాయిరామ్ అనే వ్యక్తికి 70వేల అమ్మినట్లు తెలిపారు. మిగిలిన బంగారాన్ని అమ్మడానికి వెళ్తున్న క్రమంలో శనివారం జగ్గుతండా ఎక్స్‌రోడ్ వద్ద పోలీస్ వాహనాలు తనిఖీ చేస్తుండగా వారిని అదుపులోకి తీసుకొని నిందితుల నుండి 20.7గ్రాముల బంగారాన్ని స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా కేసును చేదించిన ఎస్సై ప్రశాంత్‌బాబుని, సిబ్బందిని సిఐ రవీందర్ అభినందించారు.

## విద్యుత్ ప్రమాదాల నివారణకు అప్రమత్తత అవసరం

### సిహెచ్ మహేందర్ జి, అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ.



**ములుగు జిల్లా బ్యూరో, ప్రభాత వార్త,మే2:** వ్యవసాయ రైతులు, ప్రజలు విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ సూచించారు."99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహిస్తున్న విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా శనివారం కలెక్టరేట్‌లో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, టీజీఎస్పీడీసీఎల్ ఎస్ఈ బిక్షపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ రైతులు పంపుసెట్లు, విద్యుత్ మోటార్లు, ఇనుప పైపులను జాగ్రత్తగా వినియోగించాలన్నారు. వర్షాకాలంలో విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన తీగలను తాకకూడదని హెచ్చరించారు. ఇంటి వద్ద జి.ఐ వైర్లపై తడి బట్టలు ఆరవేయడం ప్రమాదకరమని తెలిపారు. ఎస్ఈ బిక్షపతి మాట్లాడుతూ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫ్యూజులు మార్చడం, విద్యుత్ స్తంభాలు ఎక్కడం వంటి పనులు చేయరాదన్నారు. కరెంట్ షాక్ సంభవించినప్పుడు నేరుగా తాకకుండా విద్యుత్ ప్రవహించని వస్తువులతో బాధితుడిని వేరు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, డీఈపీ నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ చంద్రకళ, వైస్ చైర్‌పర్సన్ ఆసియా షహీన్, డీఎస్పీ రవీందర్, డిపిఆర్ఓ రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలు అందించడమే ప్రజా పాలన లక్ష్యం

### సిహెచ్ మహేందర్ జి, అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,మే 2 :** ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ తెలిపారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకమై సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకు వెళ్లాలని సూచించారు. "99 రోజుల ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక"లో భాగంగా శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి ఆర్డీవో వెంకటేష్ అధ్యక్షత వహించగా, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాఖల అధికారులు యాక్షన్ ప్లాన్‌లో భాగంగా చేపట్టిన పనులు, సాధించిన ప్రగతిని పవర్‌పాయింట్ ద్వారా వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని మహేందర్ ఆదేశించారు. సెల్ఫ్ ఎన్యుమరేషన్ కార్యక్రమంలో ప్రజలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ చంద్రకళ మాట్లాడుతూ పట్టణంలో రెండు కొత్త బోర్‌వెల్స్ తవ్వించామని, ఆరు బోర్‌వెల్స్ మరమ్మతులు చేశామని తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని చలివేంద్రాలు ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్, వైస్ చైర్‌పర్సన్ ఆసియా షాహీన్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళల పట్ల గౌరవంతో మెలగాలి

### ములుగు జిల్లా పోలీస్.





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,మే2:** బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలు, మహిళలపై హింస, పిల్లల భద్రత, సైబర్ భద్రత, లింగ సమానత్వం, స్త్రీ వివక్షత నిరోధంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని ములుగు జిల్లా పోలీసులు సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ములుగు భరోసా కేంద్రం ఆధ్వర్యంలో ఆరు రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం భరోసా కేంద్రం సిబ్బంది పలు ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. మల్లూర్, మంగపేట, బోర్ నర్సాపూర్, ఏటూరు నాగారం బస్ స్థానం, కొండపర్తి గుత్తి కొయా ప్రాంతాల్లో ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు చట్టపరమైన హక్కులు, బాల్యవివాహాల దుష్పరిణామాలు, మహిళలపై హింసను నిరోధించే మార్గాలు, సైబర్ భద్రత వంటి అంశాలపై వివరణ ఇచ్చారు. అలాగే భరోసా కేంద్రం ద్వారా బాధితులకు అందించే మానసిక, వైద్య, న్యాయ సహాయంపై వివరించారు. ఈ సందర్భంగా మహిళల పట్ల గౌరవంతో మెలగాలని, సమాజంలో సమానత్వాన్ని కాపాడాలని పోలీసులు పిలుపునిచ్చారు.




## పసరలో చైల్డ్ సేఫ్టీ,యాంటీ డ్రగ్ అవగాహన

### ఎస్సై తాజుద్దీన్



**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర గ్రామ పంచాయతీ కార్యలయంలో స్థానిక ఎస్సై తాజుద్దీన్ శనివారం చైల్డ్ సేఫ్టీ, యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పసర గ్రామ ప్రజలతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గుడ్ టచ్‌బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. పిల్లల భద్రత విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, అనర్థాలను సవివరంగా తెలిపారు. యువత డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలని సూచించారు. మత్తుకు బానిసైతే జీవితం నాశనం అవుతుందని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని కోరారు. అనుమానాస్పద వ్యక్తుల సమాచారం డయల్ 100కు తెలపాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో డ్రగ్స్ విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుమలత, ఉప సర్పంచ్ సప్పిడి సంజన, ఉన్నత అధికారులు, ఆటవీ శాఖ ,మండల ప్రజా ప్రతినిధులు ,స్థానిక ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ భద్రతపై అవగాహన సదస్సు



**మల్లంపల్లి, ప్రభాతవార్త:** జెడి మల్లంపల్లి మండలంలోని రామచంద్రాపూర్ గ్రామంలో విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా శనివారం విద్యుత్ శాఖ ఏఈ వెంకటేష్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ ప్రమాదాల నివారణపై ప్రజలకు వివరించారు. ముఖ్యంగా రైతులు స్వయంగా ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ లైన్ల మరమ్మతులు చేయరాదని సూచించారు. అలా చేయడం వల్ల ప్రాణాపాయం కలగవచ్చని హెచ్చరించారు. గ్రామంలో ఎలాంటి విద్యుత్ సమస్యలు ఎదురైన వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని ,అప్రమత్తతతో ఉండడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, రైతులు, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వానర సేన వర్సెస్ పసరా జనం

**గోవిందరావుపేట ప్రభాతవార్త** నతసర గ్రామంలో ఇండ్లలో నుండి రహదారి మీదికి రావాలంటే, ఎక్కడ చూసిన కోతుల గుంపే ఇండ్లలో ఉండలేం, రోడ్డెక్కే పరిస్థితి లేదని గ్రామంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. అడవిని నమ్ముకున్న కోతి, ఊరిని నమ్ముకున్న మనిషి" అనే సామెత నేడు తారుమారైంది. అడవులను కోల్పోయిన కోతులు ఇప్పుడు ఊర్లనే అడవులుగా చేసుకుంటున్నాయి. కోతుల బెడద అనేది కేవలం ఒక సమస్య కాదు, గ్రామీణ జీవన వ్యవస్థనే కుదిపేస్తున్న ఒక సామాజిక, ఆర్థిక విపత్తు. ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు కోతుల భయమే. ఇంటి ఆడపడుచు గడప దాటాలంటే చేతిలో కర్ర ఉండాల్సిందే. పిల్లలు బడికి వెళ్లాలంటే నలుగురు పెద్దలు తోడుండాలి. పండిన పంటను కోసేలోపే కోతుల గుంపు దాడిచేసి నాశనం చేస్తోంది. టమాటా, మిర్చి, కంద, మొక్కజొన్న ఏదీ మిగలడం లేదు. ఇళ్ల పెంకులు తీసేయడం, నీటి ట్యాంకుల మూతలు విరగ్గొట్టడం, బట్టలు చింపేయడం నిత్యకృత్యం అయ్యింది. కొన్ని చోట్ల కోతుల దాడిలో వృద్ధులు, చిన్నారులు తీవ్రంగా గాయపడి ఆసుపత్రి పాలైన ఘటనలు కోకొల్లలు రోడ్లు, క్వారీలు, వెంచర్ల పేరుతో అడవులు, గుట్టలు కనుమరుగవుతున్నాయి. కోతులకు సహజ ఆవాసం, ఆహారం కరువయ్యాయి. గుళ్ల దగ్గర, రోడ్ల పక్కన భక్తులు కోతులకు అరటిపండ్లు, బిస్కెట్లు వేయడం అలవాటు చేశారు. కష్టపడకుండా దొరికే ఆహారానికి అవి అలవాటు పడ్డాయి. పట్టణాల్లో పట్టుకున్న కోతులను అధికారులు అడవులకు బదులుగా పల్లెల శివార్లలో వదిలేస్తున్నారు. దీంతో గ్రామాల సమస్య రెట్టింపు అవుతోంది. ఒక కోతి సంవత్సరానికి రెండు పిల్లలను పెడుతుంది. వీటిని నియంత్రించే శాస్త్రీయ విధానం మన దగ్గర లేదు. ఈ సమస్యకు తాత్కాలిక మందు కాదు, శాశ్వత వైద్యం కావాలి. ప్రతి జిల్లాలో "మంకీ క్యాచింగ్ టీమ్"ను ఏర్పాటు చేయాలి. పట్టుకున్న కోతులకు కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేసి, దట్టమైన అడవుల్లోనే వదలాలి. అడవుల్లో మర్రి, మామిడి, పనస, నేరేడు వంటి పండ్ల మొక్కలు విరివిగా నాటాలి. వేసవిలో నీటి తొట్లు ఏర్పాటు చేయాలి. కోతులకు ఆహారం వేయడం నేరంగా పరిగణించి జరిమానా విధించాలి. గ్రామాల్లో మైకుల ద్వారా అవగాహన కల్పించాలి. కోతుల వల్ల పంట నష్టపోయిన రైతులను "ప్రకృతి వైపరీత్యాల బాధితులు"గా గుర్తించి నష్టపరిహారం చెల్లించాలి. కోతులను తరిమేందుకు అల్ట్రాసోనిక్ సౌండ్ పరికరాలను రైతులకు సబ్సిడీపై అందించాలి. మన పూర్వీకులు "కోతిని కొడితే కొండంత పాపం" అన్నారు. కోతిని చంపడం పరిష్కారం కాదు. అడవిని బతికిస్తే కోతి అడవిలోనే బతుకుతుంది. మనిషి స్వార్థం కోసం ప్రకృతి సమతుల్యతను దెబ్బతీస్తే, ప్రకృతి తన పంథాలోనే బదులు తీర్చుకుంటుంది. కోతుల దండయాత్ర ఆ బదులే. ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తే, ప్రజలు సహకరిస్తే ఈ వానర బెడద నుంచి పల్లెలకు విముక్తి కల్పించవచ్చు. అప్పుడే పల్లెసీమలు మళ్లీ ప్రశాంతంగా, సుభిక్షంగా ఉంటాయి.



# జాతీయ రహదారిపై మక్క రైతుల ఆందోళన

### 2 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్

### అడిషనల్ కలెక్టర్ హామీతో

### విరమించిన ధర్నా





**మల్లంపల్లి, ప్రభాతవార్త:** మక్కల కొనుగోళ్ల వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో జాతీయ రహదారిపై బయటాయించి రైతులు శనివారం ఆందోళనకు దిగారు. పంట కోత పూర్తై నెల రోజులు గడిచినా కొనుగోళ్లు చేపట్టకపోవడం, గన్ని బ్యాగులు సరఫరా చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన అన్నదాతలు జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఉదయం 7 గంటల సమయంలో భారీ సంఖ్యలో రైతులు రహదారిపై కూర్చొని తమ డిమాండ్లను వినిపించడంతో దాదాపు 2 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలువురు ప్రయాణికులు గంటల తరబడి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటను విక్రయించాలంటే ప్రభుత్వం స్పందించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మల్లంపల్లి మండలంలోని రామచంద్రపురం వద్ద కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి, పరిసర గ్రామాల్లో సబ్ సెంటర్లు ప్రారంభించినప్పటికీ కొనుగోళ్లు ప్రారంభం కాలేదని తెలిపారు. కోత పూర్తిచేసిన మక్కలను కేంద్రాల వద్ద ఆరబోసి ప్రతిరోజూ ఎదురు చూస్తున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని వాపోయారు. రోజులు గడుస్తున్న కొద్దీ ఖర్చులు పెరుగుతున్నాయని, నిల్వ ఉంచిన ధాన్యం నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉందని, వర్షాలు పడితే పూర్తిగా నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మధ్యవర్తులు తక్కువ ధరలకు కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సమాచారం అందుకున్న ములుగు ఎస్ఐ ఉపేందర్ రైతులతో మాట్లాడి ధర్నా విరమించుకోవాలని కోరినా వారు అంగీకరించలేదు. జిల్లా కలెక్టర్ స్వయంగా హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సి.హెచ్. మహేందర్ జి ఫోన్ ద్వారా రైతులతో మాట్లాడి, రెండు రోజుల్లో గన్ని బ్యాగులు, వాహనాలు అందుబాటులో ఉంచి కొనుగోళ్లు ప్రారంభిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా విరమించారు. ఈ ఆందోళనలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్, ఎంపీటీసీ మాచర్ల ప్రభాకర్, బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు మొర్రి రాజు యాదవ్, ఎంసీపీఐ జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య, మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు, మాజీ సర్పంచ్ గోల్కొండ రవి, బీజేపీ మండల అధ్యక్షుడు బైకాని మహేందర్, రైతు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం**

మల్లంపల్లి మండల కేంద్రంలో మక్కల కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని కోరుతూ రైతు నాయకులు మాచర్ల ప్రభాకర్, గుండెబోయిన చంద్రయ్య తదితరులు అదనపు కలెక్టర్ మహేందర్ జికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో మక్క పంట విస్తారంగా పండిందని, కోత పూర్తై చాలా రోజులైనా కొనుగోళ్లు ప్రారంభం కాక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పంట నిల్వకు సరైన సదుపాయాలు లేక నాణ్యత దెబ్బతింటోందని, మధ్యవర్తులు తక్కువ ధరలకు కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. కనీస మద్దతు ధరకు ప్రభుత్వ కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు.

# పసర గ్రామసభలో: పలు సమస్యలపై తీర్మానాలు

గోవిందరావుపేట ప్రభాతవార్త



మండలంలోని పసర గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం గ్రామ సభను సర్పంచ్ భుక్య సుమలత పంచాయతీ కార్యదర్శి సతీష్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామసభ లో గ్రామ సమస్యలు సభ దృష్టికి ప్రజలు గ్రామంలోని తాగునీటి కొరత, డ్రైనేజీ సమస్య, వీధి దీపాల నిర్వహణపై గ్రామస్తులు సభ దృష్టికి తీసుకొచ్చారు. వేసవిలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని, పాత బోర్ల మరమ్మతులు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరారు, సర్పంచ్ పాలకవర్గం అధికారులు స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ సభలో ఈ క్రింది తీర్మానాలకు ఆమోదం తెలిపారు. అలాగే గత గ్రామసభలో లైన్ ఇన్స్పెక్టర్ దండు రామచంద్రయ్య గ్రామ సభ ద్వారా పరిష్కరించారు అని అంబాల మురళి సభలో అన్నారు. రామచంద్రయ్య మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వారు11 విద్యుత్ మీటర్ల డిడి తీశారని, వారికి అతి త్వరలో విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని సభలో తెలిపారు. ఎస్టి వాళ్లకు ప్రధాని స్కీం కింద ఫ్రీ మీటర్ కలెక్షన్ అర్హులైన వారందరూ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఇంటి పన్ను సర్టిఫికెట్ ఒక ఫోటో ఉంటే చాలని మీటర్ కలెక్షన్ కు అప్లై చేసుకోవచ్చుని అయన అన్నారు. అదేవిధంగాపసర ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అర్జున్ రెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల గురించి గ్రామ ప్రజలు ఇసుక చాలా ఇబ్బంది అవుతుందని, అడగగా స్థానిక రెవెన్యూ అధికారుల పర్మిషన్ తీసుకొని తోలుకోవచ్చని అన్నారు.సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సభలో ఉప సర్పంచ్, ఎంఈఓ దివాకర్, పసర ఎస్సై తాజుద్దీన్, హౌసింగ్ ఏ ఈ ఎండి ఇసాక్ హుస్సేన్,వార్డు సభ్యులు, గ్రామ పరిపాలన అధికారి బాబు,ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# సేంద్రీయ వ్యవసాయం

## ఆరోగ్యకర భవిష్యత్తుకు నాంది

### రైతులకు ఉచిత విత్తన కిట్ల పంపిణీ.

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలో సేంద్రీయ వ్యవసాయానికి పెద్దపీట వేస్తున్నారు. రంగాపూర్, బాలాజీనగర్, సండ్రగూడెం, కర్లపల్లి, లక్ష్మీపురం గ్రామాల్లోని 300 మంది రైతులను అజీం ప్రేంజీ ఫౌండేషన్, ఏపీఎఫ్ వన సమాఖ్య ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం రంగాపూర్‌లో ములుగు ఉద్యానవన శాఖ 100 మంది రైతులకు రూ.1000 విలువైన హైబ్రిడ్ కూరగాయ విత్తనాల కిట్లను ఉచితంగా పంపిణీ చేసింది. సర్పంచ్ మోడెం సమ్మక్క ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, హెచ్ఈఓ జీవన్ రెడ్డి రైతులకు కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఈఓ జీవన్ రెడ్డి మాట్లాడుతూ, "రైతులు పంట మార్పిడి, అంతర పంటలు వేసుకోవడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చు. తెలంగాణ ప్రభుత్వం, ఉద్యానవన శాఖ రైతుల సంక్షేమం కోసం ఉచితంగా నాణ్యమైన విత్తనాలు అందిస్తోంది" అని తెలిపారు.వనసమాఖ్య ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గాంధర్ల రమేష్ మాట్లాడుతూ, "రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకుండా సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించాలి. దీనివల్ల పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాకుండా, పంట నాణ్యత పెరిగి మార్కెట్‌లో మంచి ధర వస్తుంది. రైతుల ఆరోగ్యానికి కూడా ఇదే శ్రేయస్కరం" అని పిలుపునిచ్చారు. విత్తనాలు పొందిన రైతు, మాజీ సర్పంచ్ వాసం కన్నయ్య ఉద్యానవన శాఖ అధికారులకు, వనసమాఖ్య సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆర్గనైజర్ చేల రమేష్, గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సేంద్రీయ సేద్యమే భవిష్యత్తు అని, రైతులంతా ఈ దిశగా అడుగులు వేయాలని అధికారులు కోరారు.



# ఏటూరునాగారం వార్త

## విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని డివిజనల్ ఇంజనీర్ రాజు అన్నారు, శనివారం విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా వెల్తుర్లపల్లి గ్రామంలో విద్యుత్ ప్రమాదాలు మరియు వాటి నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా సేఫ్టీ ఆఫీసర్ డివిజనల్ ఇంజనీర్ రాజు మాట్లాడుతూ, విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రజలు ఎప్పుడూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన సర్వీస్ వైర్లు మాత్రమే ఉపయోగించాలని, అతుకులు లేని సర్వీస్ వైర్లు వాడాలని, తడి చేతులతో స్విచ్‌లు తాకకూడదని తెలిపారు. ప్రతి ఇంటిలో సరైన ఎర్తింగ్ ఏర్పాటు చేసుకోవాలని, మూడు పిన్ ప్లగ్ వినియోగించాలని సూచించారు. అలాగే, పాడైన వైర్లు వెంటనే మార్చడం, ఓవర్‌లోడింగ్ నివారించడం, పిల్లలను విద్యుత్ పరికరాల నుండి దూరంగా ఉంచడం వంటి ఇతర ముఖ్యమైన భద్రతా సూచనలు కూడా వివరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల సమక్షం లో సేఫ్టీ పోస్టర్ విడుదల చేశారు..ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ ఇన్‌చార్జ్ తిని సాంబరాజు, అసిస్టెంట్ లైన్‌మన్ సురేష్, గ్రామ సర్పంచ్ బొజ్జ శారద మోహన్ రావు, గ్రామ కార్యదర్శి దుర్గాప్రసాద్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ చల్వాయిలో టాపర్లకు సన్మానం

### 557 మార్కులతో అక్షయ ఫస్ట్ చల్వాయి సర్పంచ్ మేకల రాధా



**గోవిందరావుపేట ప్రభాతవార్త** తెలంగాణ మోడల్ స్కూల్ చల్వాయిలో ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శనివారం ఘనంగా సన్మానించారు. 500కు పైగా మార్కులు సాధించిన 16 మంది టాపర్లకు కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు గ్రామ సర్పంచ్ మేకల రాధ సత్కారం చేశారు. పాఠశాలలో 557 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన గోవిందరావుపేట లారీ డ్రైవర్ కుమార్తె సాబాది అక్షయ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. "భవిష్యత్తులో సివిల్ సర్వీసెస్ రాసి ఐఏఎస్ ఆఫీసర్‌గా ప్రజలకు సేవలందించాలని నా లక్ష్యం" అని అక్షయ తెలపడం అందరినీ సంతోషపరిచింది. ఈ కార్యక్రమంలో పదో తరగతి క్లాస్ టీచర్లు రాజగోపాల్, అపర్ణ, ఇతర ఉపాధ్యాయులు రమేష్, వెంకట్రావు, భవాని పాల్గొన్నారు. సర్పంచ్ మేకల రాధ మాట్లాడుతూ, "విజయాలను మంచి అవకాశంగా తీసుకొని భవిష్యత్తులో విద్యను పటిష్టం చేసుకోవాలి. ఇంటర్మీడియట్ కూడా ప్రైవేట్ ఇన్స్టిట్యూషన్లలో చేరకుండా మళ్లీ గవర్నమెంట్ మోడల్ స్కూల్‌లోనే చేరి ఉచిత విద్య పొందాలి" అని తల్లిదండ్రులకు, విద్యార్థులకు సూచించారు. ఇంటర్ ఫలితాల కంటే పదో తరగతి ఫలితాలు మెరుగ్గా సాధించినందుకు ప్రధానోపాధ్యాయులు కుమార్‌కు, ఉపాధ్యాయులందరికీ సర్పంచ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంటర్మీడియట్ అడ్మిషన్ల ప్రక్రియ సోమవారం నుంచి మొదలవుతుందని ప్రిన్సిపాల్ గండు కుమార్ తెలిపారు. జిల్లాలోని పదో తరగతి పాసైన విద్యార్థులంతా మోడల్ స్కూల్ చల్వాయిలో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఈ సంవత్సరం నుంచి ఎంపీసీ, బైపీసీ, సీఈసీతో పాటు అకౌంటెన్సీ కోర్సును కూడా ప్రవేశపెడుతున్నామని ప్రిన్సిపాల్ వెల్లడించారు. సన్మాన కార్యక్రమానికి తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

**02, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరింది. మే డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగృహం లో ఆర్టీసీ ఉద్యోగులు మరియు సంఘాలతో ముఖ్యమైన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులకు మరియు సంఘాలకు ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం అంశం మరియు యూనియన్ ఎలక్షన్స్ ఈ రెండింటిలో మీకు ఏది మొదటి ప్రాధాన్యత అని అడగడం జరిగింది, ఆ సందర్భంలో ఆర్టీసీ లో ఉన్న వివిధ సంఘాలు అసోసియేషన్స్ మీ మీ అభిప్రాయాలను మెమోరాండం రూపంలో ఆప్షన్ వన్, ఆప్షన్ టు, ఆప్షన్ త్రీ అనే పద్ధతిలో ఇవ్వండి నేను ఆ ప్రియారిటి ప్రకారము ఏ అంశాన్ని ముందుగా స్వీకరించాలో తెలియజేయండి అని చెబుతూ మీయొక్క నిర్ణయం మేరకే నా యొక్క నిర్ణయాన్ని ప్రకటిస్తాను అని ముఖ్యమంత్రి చెప్పిన వెంటనే టి.జి. ఎస్. ఆర్.టి.సి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ పక్షాన దుబ్బాక యాదయ్య రాష్ట్ర అధ్యక్షులు , కంతం కృష్ణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ, రాష్ట్ర చైర్మన్ బట్టు రాజయ్య నాయక్, అసోసియేషన్ రాష్ట్ర ముఖ్య సలహాదారులు సుభాష్ , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లాల బాబు ల నిర్ణయం మేరకు టి జి ఎస్ ఆర్ టి సి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ పక్షాన ప్రథమ ప్రాధాన్యత అంశంగా ఆర్టీసీని వెంటనే ప్రభుత్వంలో విలీనం చేయాలి



అని తెలుపుతూ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సుమారుగా 13000 మంది ఉద్యోగులను కలిగి ఉన్న అసోసియేషన్ పక్షాన ఆర్టీసీలో తీసుకునే బోర్డు నిర్ణయాలలో మా యొక్క ప్రాధాన్యతను పరిగణములోకి తీసుకోవాలని మరియు పాలకమండలిలో మా అసోసియేషన్కు పాలకమండలి బోర్డు మెంబర్ హోదాను కల్పించాలని మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి జీ ఎస్ ఆర్ టి సి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులుగా ముఖ్యమంత్రి ని రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కంతం కృష్ణ , కరీంనగర్ జోనల్ కన్వీనర్ గడ్డం తిరుపతి ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి అనే ప్రతిపాదనపై అక్కడికక్కడే సంఘం నాయకులతో సంప్రదింపులు జరిపి ఆర్టీసీ ఉద్యోగుల పక్షాన మొట్టమొదటిగా మెమోరాండం సమర్పించడం జరిగింది




## మెడికల్ క్యాంప్ నిర్వహణకు అనుమతి

**ధర్మసాగర్, మే 1 (ప్రభాతవార్త)**

: ధర్మసాగర్ మండలంలో మెడికల్ క్యాంప్ నిర్వహణకు అనుమతి కోరుతూ కొలంబో మెడికేర్ జనరల్ హాస్పిటల్ మరియు కొలంబో మెడికల్ కాలేజ్ డైరెక్టర్ జి. చిన్నప్ప రెడ్డిని జిఏఎస్ఎఫ్ ( జి ఏ ఎస్ ఎఫ్) ఫౌండర్ గంగారపు అజయ్ ఆదాం శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఫాదర్ చిన్నప్ప రెడ్డి వారి వినతిని సానుకూలంగా పరిశీలించి మెడికల్ క్యాంప్ నిర్వహణకు అనుమతి మంజూరు చేశారు. దీనిపై జిఏఎస్ఎఫ్ ఫౌండర్ గంగారపు అజయ్ ఆదాం ఆనందం వ్యక్తం చేస్తూ డైరెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్ ప్రఫుల్ తదితరులు పాల్గొన్నారు.

## నగరాన్ని రాష్ట్రంలో రెండవ అతిపెద్ద నగరంగా అభివృద్ధి చేయండి

**మే 02, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

ఉమ్మడి రాష్ట్రంలో గాని స్వరాష్ట్రంలో గాని వరంగల్ మహానగరం తీవ్ర నిరక్ష్యాన్లికి గురి అయిందని ప్రభుత్వ గణాంకాలు తెలియ చేస్తున్నాయనీ వరంగల్ నగర సమగ్ర అభివృద్ధి సాధన కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం వరంగల్ తూర్పు కోట ముదిరాజ్ భవనంలో రాయపురం సాంబయ్య అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ఆనాటి లోకసభ సభ్యుడుఇటుకాల మధుసూదన్ రావు ఎం.ఎస్. రాజలింగం, టీ ఎస్ మూర్తి వంటి నాయకుల ఆధ్వర్యంలో ఇప్పటి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కాకతీయ మెడికల్ కాలేజ్ స్థాపించ బడ్డాయని తెలంగాణ అమరవీరుల త్యాగాల ఫలితంగా కాకతీయ యూనివర్సిటీ ఏర్పడిందని ఆ తర్వాత వరంగల్ నగరంలో చెప్పుకోదగిన అభివృద్ధి కానరాదని ఖమ్మం, కరీంనగర్, సిద్దిపేట, సిరిసిల్ల గజ్వేల్ నగరా లు అభివృద్ధి చెందు తుండగా వరంగల్ స్వ రాష్ట్రములో కూడా విధ్వంసానికి గురి అయిందని దుయ్యబట్టారని అన్నారు. తెలంగాణ అభివృద్ధి అంటే కేవలం హైదరాబాదు నగరం దాని పరిసర ప్రాంతాల అభివృద్ధి చూసుకొని తెలంగాణ జిల్లాల ప్రజలు మురిసిపోవాలా? అని ప్రశ్నించారు. మహారాష్ట్ర తమిళనాడు రాష్ట్రాలలో పూణే, నాగపూర్, కోయంబత్తూర్ నగరాల వలె హైదరాబాదు తో పాటు వరంగల్ కూడా అతిపెద్ద నగరంగా ఎదుగుతుందని వరంగల్ ఉద్యమకారులు ఆశించారన్నారు. రాష్ట్రంలో అధికార మార్పిడి కొరకు వరంగల్ జిల్లా ప్రజలు సహకరించి 12 శాసనసభ నియోజకవర్గాల్లో పదింటినీ గెలిపించి నూతన ప్రభుత్వం ఏర్పడడానికి సహకరించారని జిల్లా నాయకులు సమిష్టిగా ఈ ఉమ్మడి జిల్లా మరియు నగరం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 6000 కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు వెంటనే అమలు చేయాలని ప్రజలు



కోరుతున్నారన్నారు. నగరంలో 43 విలీన గ్రామాల అభివృద్ధిని చేపట్టాలి. నిరక్ష్యాన్లికి గురి అయిన ఔటర్ రింగ్ రోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం త్వరితగతిన ప్రారంభించాలని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ప్రారంభించి పూర్తి చేయాలనీ,గత పాలనలో కోల్పోయిన కేంద్రీయ సైనిక స్కూలు, హైదరాబాదు వరంగల్ ఇండస్ట్రియల్ కారిడారు, దక్షి ణ ప్రాంత ఎడ్యుకేషనల్ రీసర్చ్ ఇన్స్టిట్యూట్ సంస్థలను తిరిగి వరంగల్ కు రాబట్టాలనీ రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు తీర్మానించారు. నత్త నడక నడుస్తున్న వరంగల్ బస్టాండ్ నిర్మాణం కూరగాయల మార్కెట్ పండ్ల మార్కెట్ మౌలిక వసతులు వెంటనే కల్పించి అభివృద్ధి చేయాలి, వరంగల్ తూర్పులో క్రీడాభివృద్ధికి స్టేడియం నిర్మాణం, స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్, వరంగల్ పాలిటెక్నిక్ కాలేజీ, ఐటీఐ కాలేజీలను మౌలిక వసతులతో అభివృద్ధి చేయాలనీ నగరంలో పేద వర్గాలు నివసించే ప్రాంతాలను మౌలిక వసతులతో అభివృద్ధి చేయాలి, కాకతీయ టెక్స్టైల్ పార్కులో స్థానికలకే ఉద్యోగాలు కల్పించే విధంగా శిక్షణ ఇవ్వాలని , కాకతీయ యూనివర్సిటీకి ఉస్మానియా వలే 1000 కోట్ల రూపాయల ప్రత్యేక అభివృద్ధి గ్రాంట్ ఇవ్వాలని సదస్సు తీర్మానించింది. ఈ సదస్సులో రాయపురపు సాంబయ్య తో పాటు అచ్చ వినోద్ కుమార్, ఎన్కంటి రాజు, కుమార స్వామి, నలగంటి చంద్రమౌళి, సాయిని నరేందర్, సోమ రామూర్తి, నాగవల్లి సాంబయ్య, రుక్మాచారి, పల్లపు సమ్మయ్య, కొత్తపల్లి శ్రీనివాస్, సోమిడి శ్రీనివాస్, ధనరాజ్, కోటయ్య, దయాకర్ ప్రసంగించారు

## మండుతున్న ఎండలు, కానరాని చలివేంద్రాలు

## దాహర్తిని తీర్చడంలో అధికార్ల అలసత్వం

**మే 02, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఎండలు దంచి కొడుతున్నాయి. ఎండ తీవ్రతకు ప్రజలు బయటకు రావలంటేనే వణికి పోతున్నారు. ఉదయం 10 గంటలకె ఎండ తీవ్రమవటంతో ప్రజలు బయటకు రావాలంటే భయపడుతున్నారు. ఈ సంవత్సరం ఎండలు మరింత ఎక్కువగా ఉండే అవకాశం కనిపిస్తుంది. ఎండాకాలం పనులమీద బయటకు వెళ్లిన ప్రజలకు దాహర్తిని తీర్చడానికి కనీసం అధికారులు చలివెంద్రాలను ఏర్పాటు చేయకపోవటం పలు విమర్శలకు దారితిస్తుంది. గతంలో పలు స్వచ్ఛంద సంస్థలు ముఖ్యకూడలిల వద్ద కుళాయిలు ఏర్పాటు చేసి మజ్జిగ, తాగునీరును అందించి దాహర్తిని తీర్చేవారు. కాని ఈ ఏడు కనీసం ఏ స్వచ్ఛంద సంస్థలు కాని అధికారులు, యువజన సంఘాలు ఆ వైపుగా ద్రుష్టి సారించక పోవటంతొ వాటర్ బాటిల్లు కొనుగోలు చేసి నీరు తాగాల్సిన పరిస్థితి నెలకొంది. కొందరైతే అందుబాటులో వున్న బోర్ల వద్దకు వెళ్లి చేతి పంపు నీళ్లు తాగాల్సిన పరిస్థితి నెలకొంది ఇది ఇలా వుంటే ఎప్పుడు రాద్దిగా వుండే దేవాలయల వద్ద సైతం తాగునిటీ వసతులు కల్పించకపోవటం బాధాకరం ఇప్పటికైనా అధికార్లు స్పందించి చలివెంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహర్తిని తీర్చాలని కోర్తున్నారు

## ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందాలి

**పరకాల మే 2 ( ప్రభాత వార్త**

)నియోజకవర్గంలోని ప్రతి గడపకు సంక్షేమ పథకాల అందించే లక్ష్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని రాజీపేట మహాదేవ కన్వెన్షన్ హాల్ లో నియోజకవర్గస్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమీక్ష సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. అందులో భాగంగా ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మి, సన్న బియ్యం లాంటి పథకాలన్నీ తీసుకువచ్చి ప్రతి గడపకు సంక్షేమ పథకాల అందిస్తున్నట్లు తెలిపారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా అధికారులు గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ అన్ని రకాల అభివృద్ధి పనులను గుర్తించినట్లు పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి ఉపాధి పెంపొందడంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నామని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం వల్ల ప్రజలు మోసపోయారని, వాస్తవాలు తెలుసుకోండి, మాయమాటలు నమ్మకండి అని తెలిపారు. ు. ఇందిరమ్మ ఇండ్ల ద్వారా పేదల చిరకాల కోరిక నెరవేరిందని అన్నారు. ఇందిరమ్మ చీరల ద్వారా మహిళల ఆత్మగౌరవాన్ని పెంచామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని, ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్న అన్నారు. త్వరలో ప్రభుత్వ ఆసుపత్రిని ప్రారంభిస్తామని, పట్టణానికి ఏటీసీ సెంటర్, నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు చేపట్టామన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ఉపాధి అవకాశాలు పెంపొందించడానికి పరకాల ఇందిర మహిళ డైరీ ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంగన్వాడి చిన్నారులకు దుస్తులను పంపిణీ చేశారు

## సమన్వయంతో పనిచేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపాలి

**పరకాల మే 2 (ప్రభాత వార్త )**

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయతో పనిచేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడపాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అన్నారు. శనివారం పట్టణ శివారులోని మహాదేవ ఫంక్షన్ హాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశానికి కలెక్టర్ హాజరై మాట్లాడారు. అధికారులు పాలకులు ప్రజలకు జవాబు దర్గా ఉండాలని పట్టణం, గ్రామాలలో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం దిశగా పనిచేయాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలనను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూ గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు శానిటేషన్, తాగునీరు, విద్య, వైద్యం వంటి రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజంగా అర్హులైన వారికి చేరుతున్నాయా అనే దానిపై అధికారులు క్రమం తప్పకుండా మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ ప్రణాళికలతో ముందుకు సాగాలని సూచించారు. అభివృద్ధికి సంబంధించిన ఫైల్స్ ను పెండింగ్‌లో పెట్టకుండా వేగంగా క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. గ్రామాల అభివృద్ధి కోసం గ్రామ సభలు నిర్వహించి ప్రజల వినతులు స్వీకరించాలని, వాటికి తక్షణ పరిష్కార మార్గాలు చూపాలని పేర్కొన్నారు. అనంతరం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రజాపాలనలో పారదర్శకత, ప్రజలకు అందుబాటులో ఉండే సేవలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పరకాల నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, తాగునీరు, విద్యుత్, ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి పథకం నేరుగా లబ్ధిదారులకు చేరేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా స్పందించే పరిపాలన అవసరమని, ఇందుకోసం స్థానిక నాయకులు, అధికారులు కలిసి పనిచేయాలని తెలిపారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కును త్వరితగతిన ప్రారంభించేందుకు కేంద్రంతో సంప్రదింపులు జరిపినట్లు పేర్కొన్నారు. నిధుల కేటాయింపుపై ఆరా తీసినట్లు తెలిపారు. తొలి విడతలో రూ.30 కోట్లు విడుదలయ్యాయని, మరో 300 కోట్లు విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. ఎన్పీడీసీఎల్ అధికారులు సిఎస్ఆర్ నిధులను విద్య, వైద్యం, మహిళా సంక్షేమ రంగాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శేషాద్రి, డీ ఆర్డిఓ మేన శ్రీనివాస్, ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ మధుసుదన్, పరకాల ఆర్డీఓ నారాయణ, మున్సిపల్ చైర్మన్ సునీల్కుమార్ , పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, ఆత్మకూరు ఏఎంసీ చైర్మన్ సుధాకర్, ఆయా శాఖల అధికారులు, తహసీల్దార్ లు, ఎంపీడీవోలు,సర్పంచ్ లు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోళ్లలో ప్రభుత్వ జాప్యం

## ఇల్లంద మార్కెట్ ముందు బీఆర్ఎస్ ధర్నా

వర్ధన్నపేట/మే 02 ప్రభాత వార్త



వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని వ్యవసాయ మార్కెట్ లో మొక్కజొన్న కొనుగోళ్లలో ప్రభుత్వం ప్రదర్శిస్తున్న జాప్యాన్ని నిరసిస్తూ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు , రైతులు ఆందోళన, ధర్నా నిర్వహించారు.

**రైతుల అరిగోస అరూరి రమేష్ ఆగ్రహం**

ఈ సందర్భంగా నిరసనలో పాల్గొన్న అరూరి రమేష్ మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వ అసమర్థత వల్ల రైతులు రోడ్డున పడ్డారని మండిపడ్డారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెలలు గడుస్తున్నా, ఇప్పటి వరకు 5 శాతం కూడా కొనుగోళ్లు జరగడం లేదని మార్కెట్లలో గన్నీ బస్తాలు అందుబాటులో లేకపోవడం, కాంటాలు సకాలంలో జరగకపోవడంతో రైతులు నెలల తరబడి కేంద్రాల వద్దే పడిగాపులు కాస్తున్నా పట్టింపు లేకపోవడం , సరైన ప్రణాళిక లేకపోవడం వల్లే ఈ జాప్యం జరుగుతోందని, ఇది రేవంత్ రెడ్డి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. గతంలో కేసీఆర్ రైతు పక్షపాతిగా ఉండి రైతులను అక్కున చేర్చుకున్నారు. కానీ నేడు రాహుల్ గాంధీ వరంగల్ వచ్చి రైతు డిక్లరేషన్ పేరిట రైతులను నమ్మించి మోసం చేసి ఓట్లు దండుకున్నారని అరూరి రమేష్ అన్నారు. అనంతరం వర్ధన్నపేట పట్టణంలోని ఫిరంగిగడ్డ ప్రాంతంలో గతంలో మెప్మా ఆధ్వర్యంలో మహిళలు నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నేడు రాజకీయంగా మున్సిపల్ ఎన్నికల్లో మహిళలు రెండు వార్డులల్లో అధికార పార్టీకి సపోర్ట్ చెయ్యకుండా ఇతర పార్టీలకు సపోర్ట్ చేశారనే నెపంతో ఆర్డర్ ఇచ్చి మళ్ళీ సొసైటీ కి కేటాయించడం ఎంతవరకు సమంజసమో మీరే ఆలోచించుకోవాలి ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చెయ్యాలి తప్ప ఇలా రైతులను ఇబ్బందులకు గురిచెయ్యడం మంచి పరిణామం కాదని రానున్న రోజుల్లో బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

**మే 6న సమరశంఖం**

రైతుల సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ నెల మే 6న వరంగల్‌లో నిర్వహించబోయే బీఆర్ఎస్ సభ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై సమరశంఖం పూరిస్తామని హెచ్చరించారు. తక్షణమే కొనుగోళ్లు వేగవంతం చేసి, రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద గ్రామ సర్పంచ్ బేతి సాంబయ్య,కౌన్సలర్స్ గుజ్జ వీరన్న,కుమారస్వామి, సురేష్,రమా రాజశేఖర్, మండలపార్టీ అధ్యక్షులు తుల్లా కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు మధుసూదన్,మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి,మాజీ మార్కెట్ చైర్మన్ సంపత్ రెడ్డి,కుమ్మరిగూడెం ఉపసర్పంచ్ తిరుపతి,బాలాజీ,మురళీ, ఇల్లంద గ్రామ పార్టీ అధ్యక్షుడు అంబటి ఎల్లస్వామి,వార్డు మెంబర్ కుమారస్వామి, అనిమిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, శ్రీకాంత్,సిలివేరు శ్రీధర్,బొడ్డుపెల్లి శ్రీకాంత్,శ్రీనివాస్ బి.ఆర్.ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ చైర్మన్ కి జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

వర్ధన్నపేట/మే 02 ప్రభాత వార్త



మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి 57వ జన్మదిన వేడుకలను శనివారం మున్సిపల్ పాలకవర్గం , అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కార్యాలయంలో వేదపండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, చైర్మన్ సారంగపాణి ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ప్రార్థనలు చేశారు. అనంతరం మున్సిపల్ పాలకవర్గ సభ్యులు , అధికారులు చైర్మన్ ని మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా లతో పుష్పగుచ్ఛాలతో హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రజా సేవా కార్యక్రమాలు చెయ్యాలని ఆకాక్షి ంచారు. కృతజ్ఞతలు తెలిపిన చైర్మన్ అందరి అభినందనల మధ్య మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదం , సహకారంతో మరింత సేవ చేసేందుకు కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. పట్టణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బెజ్జం పాపారావు, మాలోతు దేవేందర్, ప్రభుత్వ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ స్వామి, డాక్టర్ భరత్, సంపత్ అయ్యగారు, మున్సిపల్ అధికారులు , నాయకులు నేతావత్ రాజేందర్, కిమా నాయక్, తుమ్మల కుమారస్వామి, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సికెఎం ప్రసూతి ఆసుపత్రి లో కార్మికుల నిరసన

వరంగల్ సిటి మే2 ప్రభాతవార్త




వరంగల్ సికెఎం ప్రసూతి ఆసుపత్రి లో పని చేసే శానిటరీ కార్మికులు నిరసన చేపట్టారు.సికెఎం ఆసుపత్రిలో పనిచేస్తున్న స్వరూప అనే మహిళను విధుల్లో నుంచి తొలగించడం తో శనివారం కార్మికులు ఆసుపత్రి ఆవరణలో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికురాలు స్వరూప పై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని పేర్కొన్నారు.స్వరూప డబ్బులు తీసుకున్నారనే తప్పుడు ఆరోపణలతో ఆమెను విధుల్లో నుంచి తొలగించారని తోటి కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులు చేపట్టిన ధర్నాలో ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి రమేష్ పాల్గొని కార్మికులకు మద్దతు తెలిపారు.సరూపపై చేసిన ఆరోపణలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఎలాంటి విచారణ లేకుండా ఆమెను తొలగించడం అన్యాయం,కాబట్టి ఆమెను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో కార్మిక నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## అభయ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి ప్రముఖుల విరాళాలు

గీసుగొండ ప్రభాతవార్త.



గీసుగొండ లోని రాంపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న అభయ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం, ప్రతిష్టాపన కార్యక్రమం కోసం గ్రామ ప్రముఖులు, దాతలు విరాళాలు అందజేశారు...ఈ సందర్భంగా ముందుగా రాంపూర్ సర్పంచ్ ఖిరడం భరత్ కుమార్ఖి రూ.1,00,116/ విరాళాన్ని అందజేశారు. గుడి చైర్మన్ తాబేటి వెంకటేశ్వర్లు రూ. 50,116/ విరాళాన్ని సమర్పించారు. తాబేటి వీరస్వామి రూ. 50,116/ విరాళం అందజేశారు...అలాగే గీసుగొండ మాజీ శ్రీగిది పోలీసు ధర్మారావు రూ. 51,116/ లు కీ.శే. జన్నపురెడ్డి నారాయణరెడ్డి విజయలక్ష్మి ్మ కుటుంబం రూ. 25,000/ గజ్జి రవి రూ. 25,000/ విరాళాలను సమర్పించారు...ఈరోజు మొత్తం అందిన విరాళంలు రూ. 3,01,464...ఈ సందర్భంగా గ్రామస్థులు దాతల సేవాభావాన్ని అభినందిస్తూ, అభయ ఆంజనేయ స్వామి ఆశీస్సులు వారికి ఎల్లప్పుడూ ఉండాలని, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షి ంచారు.

## మచ్చాపూర్‌లో రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు

### పంట మార్పిడి పాటించండి సుస్థిర ఆదాయం పొందండి

### వ్యవసాయ శాస్త్రవేత్త డా: వి. వెంకన్న

గీసుగొండ ప్రభాతవార్త



గీసుగొండ మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు వివిధ పంటలు, సస్యరక్షణ, పంట మార్పిడి, ఎరువుల వాడకం గురించి రైతుల ముంగిట్లకు వెళ్లి సలహాలు అందజేయడం జరిగింది. తదనంతరం గ్రామ సర్పంచ్ " బోడకుంట్ల మానస ప్రకాష్" అధ్యక్షతన శనివారం గ్రామ పంచాయితీ ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రైతు ముంగిట్లోకి శాస్త్రవేత్తలు(ఆర్.ఎం.ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త డా. వి. వెంకన్న మాట్లాడుతూ యూరియా మోతాదుకు మించి వేస్తే పంటలు చీడపీడల బారినపడి సాగుఖర్చు పెరుగుతుంది కాబట్టి రైతులు సుస్థిర దీర్ఘకాలిక వ్యవసాయం చేయటానికి సూచించిన మేరకు మాత్రమే యూరియా వాడి,సాగుఖర్చు తగ్గించుకొని, నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడాలన్నారు. ఒకేపంటను సంవత్సరాలతరబడి ఒకే ప్రాంతంలో సాగుచేస్తే తెగుళ్లు, పురుగుల ఉధృతి పెరుగుతుంది. భూభౌతికస్థితి బాగుపరచడానికి రైతులు పంటమార్పిడి తప్పనిసరిగా చేసి నాణ్యమైన అధిక దిగుబడులు,ఆదాయం పొందవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో ళితిళిళీ శాస్త్రవేత్త డ్లా జె. భార్గవి మాట్లాడుతూ రైతులు మంచి ధర ఉన్న వంగడాలు వేసుకోని లాభసాటి వ్యవసాయం చెయ్యాలని, అవసరానికి తగ్గట్టుగా పంటకు నీరు పెట్టి భావితరాలకోసం జలవనరులను కాపాడాలని, సేంద్రియ పద్ధతులు పాటిస్తూ ఆర్గానిక్ సర్టిఫికేషన్ ద్వారా అధిక ఆదాయం సాధించాలన్నారు.అధిక యూరియా, రసాయనిక ఎరువులు, పురుగుమందులు విచక్షణారహితంగా వాడటం వల్ల హానికారక మూలకాలు ఆహారచక్రం లోకి ప్రవేశించి క్యాన్సర్ వ్యాధికి కారణమోతున్నాయని వినీళీలీ కన్సల్టెంట్ శ్రీ. సారంగం తెలిపారు. వ్యవసాయ అధికారి పి. హరి ప్రసాద్ బాబు మాట్లాడుతూ రైతులు పచ్చిరొట్టనిచ్చే జీలుగ, పెసర వంటి పంటలను వానాకాలం పంటలసాగుకు ముందు పొలాల్లో విరివిగా చల్లుకొని భూమిలో కలియదున్ని భూసారం పెంచుకోవాలన్నారు. నిషేధిత హెచ్. టి. బి. టి. పత్తివిత్తనాలు అమ్మినా, కొన్నా, కలిగివున్నా, సాగుచేసినా క్రిమినల్ కేసులు నమోదు ఔతాయన్నారు. పారాక్వాట్ కలుపు మందు రాష్ట్ర ప్రభుత్వం నిషేధించినందున ఎవ్వరూ వాడొద్దన్నారు.సర్పంచ్ శ్రీమతి బోడకుంట్ల మానస మాట్లాడుతూ ఇలాంటి రైతు అవగాహన కార్యక్రమాల వల్ల రైతులకు కొత్తవిషయాలు తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని, సాధ్యమైనన్ని ఎక్కువ సమావేశాలు గ్రామాల్లో పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో తినివీ స్మిత,వార్డు సభ్యులు,ఇన్పుట్ డీలర్స్, అభ్యుదయ రైతులు, రైతులు, వరంగల్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు బి. శ్రీకాంత్, జి.ప్రవీణ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారబోత్సవం చేసిన మున్సిపల్ చైర్మన్

వర్ధన్నపేట/మే 02 ప్రభాత వార్త

వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రంలోని ఫిరంగిగడ్డ లో పి.ఏ.సి.ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య సంయుక్తంగా ప్రారంభించి అనంతరం వారు మాట్లాడుతూ గతంలో మెప్మా ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం నిర్వహించినప్పటికి నేడు వారిపై రైతుల నుండి పలు ఫిర్యాదులు రావడంతో మహిళ సంఘాలను పక్కన పెట్టి సొసైటీ లకు ఆర్డర్ రావడం జరిగిందని అన్నారు. వర్ధన్నపేట లో ఏ ఒక్కరైతుకు ఇబ్బందులు తలెత్తకుండా కాంటాలు సజావుగా నిర్వహించి త్వరితగతిన కొనుగోలు పూర్తి చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శిభారాణి రాజేందర్, కౌన్సిలర్స్ పాపారావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మైస సురేష్,మండపార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం,పోశాల వెంకన్న,నందిపాక భాస్కర్ నిర్వహుకులు సొసైటీ సీఈఓ వెంకటయ్య, మురళి రైతులు తదితరులు పాల్గొన్నారు.



# గల్లంతైన బుక్కులు.. కనిపించని వోచర్లు..!

**- జనగామ మున్సిపాలిటీలో నీటిపన్ను కుంభకోణం?**
**- పన్ను చెల్లించిన వారే బకాయిదారులుగా మారిన వింతపరిస్థితి**

**జనగామ, మే 2 ప్రభాతవార్త :**

జనగామ పట్టణ మున్సిపాలిటీలో నీటిపన్ను వ్యవహారం పెద్ద వివాదానికి దారితీస్తోంది. 2017 సంవత్సరం నుంచి చేతితో వోచర్ రశీదుల ద్వారా వసూలైన పన్నుల వివరాలు



| | | | | | |
|---|---|---|---|---|---|
| Arrear Tax | 2022-2023-1 | 600 | 0 | 600 | Due |
| Arrear Tax | 2022-2023-2 | 600 | 0 | 600 | Due |
| Arrear Tax | 2023-2024-1 | 600 | 0 | 600 | Due |
| Arrear Tax | 2023-2024-2 | 600 | 0 | 600 | Due |
| Arrear Tax | 2024-2025-1 | 600 | 0 | 600 | Due |
| Arrear Tax | 2024-2025-2 | 600 | 0 | 600 | Due |
| Arrear Tax | 2025-2026-1 | 600 | 0 | 600 | Due |
| Arrear Tax | 2025-2026-2 | 600 | 0 | 600 | Due |
| Current Tax | Apr 2026 | 100 | 0 | 100 | Due |
| Current Tax | May 2026 | 100 | 0 | 100 | Due |
| Current Tax | Jun-2026 | 100 | 0 | 100 | Due |
| Current Tax | Jul-2026 | 100 | 0 | 100 | Due |
| Current Tax | Aug-2026 | 100 | 0 | 100 | Due |
| Current Tax | Sep 2026 | 100 | 0 | 100 | Due |
| Current Tax | Oct 2026 | 100 | 0 | 100 | Due |
| Current Tax | Nov-2026 | 100 | 0 | 100 | Due |
| Current Tax | Dec-2026 | 100 | 0 | 100 | Due |

ఆన్‌లైన్‌లో నమోదు కాకపోవడంతో ఇప్పటికే పన్నులు చెల్లించిన వినియోగదారులు బకాయిదారులుగా చూపబడుతున్నారు. దీంతో పట్టణ ప్రజల్లో తీవ్రఆందోళన నెలకొంది.

**- గల్లంతైన కీలక మున్సిపల్ రికార్డులు..:**

ఈ వ్యవహారంలో ఐఆర్ రిజిష్టర్ బుక్కులు, చిట్టాపుస్తకాలు, నాలుగు నుంచి ఐదు కీలక రికార్డుబుక్కులు, బ్యాంకులో డిపాజిట్



చేసిన వోచర్‌స్లిప్పులు కనిపించకపోవడం సంచలనంగా మారింది. ఈసందర్భంగా రికార్డుల గల్లంతు పలు అనుమానాలకు తావిస్తోంది. ఐతే గల్లంతైన బుక్కులు ఎక్కడికి వెళ్లాయి..? వసూళ్లచేసిన సిబ్బంది ఎవరూ..? బ్యాంక్ ఓచర్లు ఎందుకు కనిపించడంలేదనేది ప్రశ్నార్థకంగా కాగా, ఈ ప్రశ్నలకు అధికారుల నుంచి కూడా స్పష్టమైన సమాధానాలు లేకపోవడంతో అనుమానాలు మరింత బలపడుతున్నాయి.

**- కార్యాలయాల చుట్టూ ప్రజల ప్రదక్షిణలు..:**

చేతి రశీదుల ద్వారా పన్నులు చెల్లించిన వందలాది మంది ఇప్పుడు బకాయిదారులుగా మారి, ఆన్‌లైన్ చెల్లింపులు చేయలేక కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అధికారులు మాత్రం రేపు రండి" అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- విభాగాల మధ్య సమన్వయ లోపం..:**

రెవెన్యూ విభాగం నిర్లక్ష్యం, ఇంజనీరింగ్ విభాగానికి అప్పగించిన బాధ్యతలు రికార్డుల లేమితో నిలిచిపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చింది. ఫీల్డ్‌స్థాయిలో డేటా నమోదు జరగకపోవడంతో మున్సిపాలిటీ ఆదాయ లెక్కలపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**- ప్రజల డిమాండ్..:**

సంబంధిత అధికారులు వెంటనే స్పందించి విచారణ వెంటనే చేపట్టాలని, గల్లంతైన రికార్డులపై నిజానిజాలు వెలికితీసి



బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా పన్నులు చెల్లించిన వారికి తక్షణన్యాయం చేయడమే కాకుండా నీటి బిల్లులపై స్పష్టమైన మార్గదర్శకాలు ప్రకటించాలని, ఇది సాధారణ పరిపాలనా లోపం కాకుండా భారీ ఆర్థిక అవకతవకలుగా మారే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

## పోరాటం చేసైనా గుట్ట క్వారీపనులు ఆపుకుందాం

### మాజీమంత్రి ఎర్రబెల్లి

**దేవరుప్పుల, మే 2 ప్రభాతవార్త :**

పోరాటం చేసైనా వాన కొండయ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి గుట్టపై చేస్తున్న క్వారీపనులను ఆపుకుందామని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం దేవరుప్పుల బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగిన అనంతరం శుక్రవారం బిఆర్‌ఎస్ ముఖ్య నాయకులు, గుట్ట పరిసర ప్రాంతాల గ్రామాలప్రజలు అడ్డుకున్న క్వారీపనుల గురించి ఆయన ఆరాతీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కాంట్రాక్టర్ ఆన్‌లైన్ టెండర్‌వేసి పనిని దక్కించుకున్నట్లు తెలిపారు. దేవునిగుట్ట కావడంవల్ల వాటి జీవోను ప్రభుత్వంతో రద్దు చేయించామన్నారు. అంతేకాకుండా ఇక్కడి ప్రజలు, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పనులను అడ్డుకొని నిలిపివేశారని గుర్తు చేశారు. కాంట్రాక్టర్ కోర్టుకు వెళ్లి తిరిగి అనుమతులు తెచ్చుకున్నప్పటికీ మన కార్యకర్తలు మరోసారి




అడ్డుకొని కేసులపాలు కూడా అయ్యారన్నారు. అయినప్పటికీ కాంట్రాక్టర్ అదే రీతిలో మళ్లీ రెండు సంవత్సరాల తర్వాత క్వారీ పనులను మొదలుపెట్టారన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని నడవనీయవద్దని సూచించారు. లక్ష్మీనరసింహస్వామి గుట్టను చెరపనిచ్చేది లేదని మాజీ మంత్రి ఎర్రబెల్లి తేల్చిచెప్పారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీచేసిన కలెక్టర్

**లింగాలఘణపురం, మే 2 ప్రభాతవార్త :**

లింగాలఘనపురం మండలంలోని చీటూరు, కుందారం గ్రామపంచాయతీల పరిధిలోగల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సందర్శించి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో జరుగుతోన్న కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించి, రైతులతో నేరుగా మాట్లాడి వారిసమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్రాల్లో టోకెన్లజారీ, తూకం, తేమ పరీక్షలు సరైన విధంగా వేగంగా జరుగుతున్నాయా? అనే విషయాలను పరిశీలించారు. ధాన్యంబస్తాల లోడింగ్, అన్‌లోడింగ్ పనులు వేగంగా పూర్తయ్యేలా తగిన హమాలీలు, వాహనాల ద్వారా సకాలంలో సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం కాకుండా చూడాలని, రైతులు ఎక్కువసేపు వేచి ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరైతు, ధ్యానం కొనుగోళ్ల వివరాలను వెంటనే ట్యాబ్‌లో నమోదుచేసి, చెల్లింపులు 48 గంటల లోగా జరిగేలా చూడాలన్నారు. అదే విధంగా ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున కేంద్రాల్లో మౌళిక వసతులను సక్రమంగా ఉండేలా చూసుకోవాలని, రైతులు, కేంద్ర నిర్వాహకులు వడదెబ్బ



తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని వెంటనే పరిష్కరించేందుకు తగుజాగ్రత్తలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతుల శ్రేయస్సే లక్ష్యంగా కొనుగోలు కేంద్రాల నిర్వహణ ఉండాలని కేంద్ర నిర్వాహకులకు తెలిపారు. ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి బావిలోపడి యువకుడు మృతి

**బచ్చన్నపేట, మే 2 ప్రభాతవార్త :**

ఈతకు వెళ్లిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు బావిలోపడి మృతిచెందిన ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. మృతుడు బచ్చన్నపేట మండలకేంద్రానికి చెందిన ఎనుగుల ప్రశాంత్‌గా గుర్తించారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రశాంత్ బావిలో పడిపోయిన విషయం తెలిసిన వెంటనే గ్రామస్తులు, స్థానికులు బావిమొత్తం గాలించినప్పటికీ మృతదేహం





ఆనవాళ్లు కనిపించకపోవడంతో ఉత్కంఠ నెలకొంది. అనంతరం ఎస్ఐ ఎ.శ్రీకాంత్ కు సమాచారం అందించగా, సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. యువకుడి మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జనగామ వార్త



## రైతులను మోసంచేసిన కాంగ్రెస్ పార్టీ

### - ర్రాష మాజీ మంత్రి ఎర్రబెల్లి



**దేవరుప్పుల, మే 2 ప్రభాతవార్త :**

రైతులు పండించిన ఉత్పత్తులను గిట్టుబాటు ధరలకు కొంటామని చెప్పి కాంగ్రెస్‌పార్టీ రైతులను మోసం చేసిందని రాష్ట్ర మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విమర్శించారు. శనివారం దేవరుప్పుల మండలకేంద్రంలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం జరగక ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన మక్కలు, వరిధాన్యం రైతులు కొనుగోలు కేంద్రాల్లో పోసుకొని నిరీక్షిస్తున్నారన్నారు. గ్రామాల్లో ఇప్పటికి తూకాలు వేసి తరలించడం లేదన్నారు. రైతు వ్యతిరేకపార్టీ కాంగ్రెస్‌పార్టీ అని నిరూపించుకుందన్నారు. కొనుగోలులో జాప్యంవహిస్తూ రైతులు నష్టపోవాలని చూస్తున్నారన్నారు. రైతుల నోట్లో మన్నుకొట్టాలని చూసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఆయన ఎద్దేవా చేశారు. రైతులను మోసంచేసిన కాంగ్రెస్ తీరును ఎండగట్టేందుకు వరంగల్ నగరంలో ఈనెల 6న బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ రైతు సభ నిర్వహించనున్నట్టు ఆయన వెల్లడించారు. సభకు ముఖ్యఅతిథిగా పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ హాజరుకానున్నట్టు తెలిపారు. డిక్లరేషన్లు ప్రకటించిన చోటే బీఆర్‌ఎస్ సమర శంఖం మోగిస్తున్నట్టు ఆయన వివరించారు. రైతుసభకు రైతులు, పార్టీ శ్రేణులు స్వచ్ఛందంగా అత్యధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జనగామ జిల్లా నాయకులు పల్లా సుందర్ రామిరెడ్డి, మండల పార్టీఅధ్యక్షులు తీగల దయాకర్, మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం, మండల నాయకులు కొల్లూరు సోమయ్య, ఏల సుందర్, అనంతోజు కృష్ణమూర్తి, గండిపల్లి యాకయ్య, మలిపెద్ది శ్రీనివాసరెడ్డి, కుతాటి నరసింహులు, కొత్త జలంధర్ రెడ్డి, ఆలకుంట్ల యాదగిరి, ఈదునూరు నరసింహారెడ్డి, కారు పోతుల బిక్షపతి, చింత రవి, రామ్ సింగ్, ఇంటి మల్లారెడ్డి, చింత యాదగిరి, తోటకూరి క్రిష్టయ్య, బిల్లా యాదవ్ రెడ్డి, కత్తుల సోమిరెడ్డి, మేకపోతుల నరసింహులు, సోషల్ మీడియా నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

### పారాలీగల్ వాలంటీర్లు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**జనగామ టౌన్, మే 2 ప్రభాతవార్త :**



పారా లీగల్ వాలంటీర్లకు చట్టాలపై, భవిష్యత్‌లో చేసే కార్యక్రమాల గురించి అవగాహన కలిగి ఉండేందుకుగాను ˇ తరగతులు నిర్వహించినట్లు జిల్లా అధికారి సంస్థ చైర్‌పర్సన్, ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ తెలిపారు. శనివారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ పారాలీగల్ వాలంటీర్లు ముఖ్యంగా నాలుగు విషయాలపై శ్రద్ధ చూపాలని, చదువు మధ్యలో ఆపేసిన పిల్లలను ఐడెంటిఫైచేసి గుర్తించి చదువుబాటలో పడేటట్లు చూడాలన్నారు. బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, గ్రామస్థాయి నుంచి ఎక్కువగా అవగాహన తీసుకురావాలన్నారు. పిల్లలకు మొబైల్‌ఫోన్‌కి దూరంగా ఉంచాలని, తెలియని వారితో మాట్లాడరాదని, ఈ బాధ్యతను తల్లిదండ్రులు చూసుకునేటట్లు అవగాహన కలిగించాలన్నారు. పిల్లలు అపరిచిత వ్యక్తులకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ ఏ రూపంలోనైనా ఉదాహరణకు బబుల్‌గమ్స్, చాక్లెట్స్, కూల్‌డ్రింక్స్, స్టాంప్స్ మొదలగునవి ఏరూపంలో అయినా ఉండవచ్చు అపరిచిత వ్యక్తుల నుండి తినే వస్తువులు ఏవి తీసుకోకూడదని గ్రామాలలోని పిల్లలు, స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఎవరికైనా అన్యాయం జరిగినప్పుడు జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ తోపాటు జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి ఎస్.శ్రీదేవి పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి పార్టీ ప్లీనరీ విజయవంతం చేయండి

**నర్సంపేట,మే 2, ప్రభాతవార్త**

తెలంగాణ జన సమితి పార్టీ ప్లీనరిని విజయవంతం చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ అన్నారు. శనివారం అందుకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరి ఉమ్మడి పోరాట వల్ల అమరుల బలిదానాల సాక్షిగా ఏర్పడ్డ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తెరాస/బారాస ఉద్యమ ఆకాంక్షల సాధన అడుగులు వెయ్యక పొగ నియంతృత్వ పాలన సాగింది కాంట్రాక్టర్లు కమీషన్లు నోట్లు ఓట్లు సీట్లు కేంద్రంగా పలనా సాగింది కేసీఆర్ పాలనలో జరిగిన అప్రజా శ్రామిక చర్యలను నిరంతరం ప్రశ్నిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజా ఉద్యమ నిర్మాణంలో తెలంగాణ జన సమితి



కీలకపాత్ర పోషిస్తుందన్నారు. నిరుద్యోగం బీసీ రిజర్వేషన్ల పెంపు విద్యా వైద్యం ఫీజు రియంబర్స్మెంట్ వంటి అనేక అంశాలపై నిరంతర పోరాటం కొనసాగిస్తుందన్నారు. ఉద్యమ ఆకాంక్షల సాధన దిశగా సాగుతామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆ పార్టీకి మద్దతు ఇచ్చి గెలుపులో భాగం అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కూడా ఆ వైపుగా కృషి చేయడం లేదన్నిరు. ఈ పరిస్థితిలో తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల సాధన ఆర్థిక రాజకీయ సామాజిక సమానత్వం ప్రజాస్వామ్య పరిరక్షణ మొదలగు వాటిపై విస్తృత చర్యలు నిర్వహిస్తూ తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ స్ఫూర్తితో ప్రజలను సంఘటితం చేస్తూ టీజేఎస్ ముందుకు సాగుతుందని ఈ ప్రయాణంలో భాగంగా గతాన్ని సమక్షించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకునేందుకు మే 12వ తారీకు న హైదరాబాద్ ఉదయం 10 గంటలకు నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ లో నిర్వహిస్తున్న తెలంగాణ జన సమితి పార్టీ నాల్గవ ప్లీనరీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బోనగాని రవీందర్, గుంటి రామచందర్, సుల్తి సాయికుమార్, మహబూబ్ అలీ, మహమ్మద్ సందాని, గుంటి సంజీవ, బాబా తదితరులు పాల్గొన్నారు.

# యూరియా వాడకం తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడాలి

**నర్సంపేట, మే 2, ప్రభాతవార్త**

యూరియా వాడకాన్ని తగ్గించి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు డా.సిహెచ్ రాములు అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని మాదన్నపేట గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం రైతు వేదికలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా తక్కువ యూరియా వాడకం మీద అవగాహన కల్పించారు. తక్కువ యూరియా వాడకం అంటే ఉదాహరణకు వరి పంటలో కేవలం 100 కిలోలు యూరియా 50 కిలోల డిఏపి మరియు 25 కిలోల పొటాష్ వాడుకోవాలని సూచించారు తద్వారా సాగు ఖర్చును తగ్గించుకొని నేల, నీరు, వాతావరణ



కాలుష్యాన్ని తగ్గించుకోవచ్చు అని సూచించారు. అవసరం మేరకు రసాయనాలను వాడుకోవాలి అంటే ఎరువులు, గడ్డి మందులు, పురుగుమందులు, తెగులు మందులు, సిఫారసు మేరకు మాత్రమే వాడాలని తద్వారా నేల నీరు మరియు వాతావరణ కాలుష్యమును తగ్గించుకోవచ్చు అని సూచించారు. రైతులు ఎరువులు, విత్తనాలు పురుగుమందులు మరియు తెగులు మందులు కొనుగోలు చేసినప్పుడు తప్పక కొనుగోలు రసీదును తీసుకోవాలని తద్వారా పంటలకు ఏ సమయంలో అయినా నష్టం వాటిలినప్పుడు నష్టపరిహారాన్ని ఆ కంపెనీ నుంచి పొందడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది అని సూచించారు. ఈ కార్యక్రమంలో, శాస్త్రవేత్తలు డాక్టర్. సి.హెచ్. రాములు. డాక్టర్. జి. పద్మజ, మండల వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ కృష్ణ కుమార్ , వ్యవసాయ విస్తరణ అధికారి త్రివేణి , వ్యవసాయ విద్యార్థులు శ్రీజ , పూజ మరియు రైతులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వాలు

**నర్సంపేట, మే 2, ప్రభాతవార్త**

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజాసంక్షేమం ముసుగులో రాజకీయాలు చేయడం తగదని ఎం సి పి ఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. రైతులు పండించిన మొక్కజొన్నలు వరి ధాన్యాన్ని మద్దతు ధరతో భేషరతుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ ముఖ్య కార్యకర్తలు సమావేశం రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ అధ్యక్షతన నర్సంపేట పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ స్వార్థపూరిత విధానాలతో రాజకీయాలను అవినీతిమయంగా మార్చివేసి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి తమ ఇష్టానుసారంగా విధానాలను రూపొందించి పాలన కొనసాగిస్తూ



అధికార పబ్బాన్ని గడుపుతున్నారని ఈ క్రమంలో పేద మధ్యతరగతి ప్రజలు అనేక అవస్థలు పడుతున్న పట్టించుకునే నాధుడే లేరన్నారు. ఒకవైపు యుద్ధాలు, మతోన్మాదం మరోవైపు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు నిరుద్యోగం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు వినాశకరంగా మారాయి అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయ విలువలను పెంపొందించడానికి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మార్క్సిస్ట్ నాయకుడు అసెంబ్లీ టైగర్ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ముగింపు బహిరంగ సభను మే 12న నర్సంపేటలోని సిటిజన్ క్లబ్ గ్రౌండ్లో జరగనున్నదని దీనికి పార్టీ జాతీయ నేతలు వివిధ వామపక్ష కమ్యూనిస్టు పార్టీల రాష్ట్ర నాయకులు సామాజిక వేత్తలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగిస్తారని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో ప్రచార నిర్వహించి జయప్రధాని కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న, కుసుంబా బాబురావు, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, డివిజన్ నాయకులు దామ సాంబయ్య, అనుమాల రమేష్, బత్తిని కుమారస్వామి, మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**నర్సంపేట, మే 2, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరుగ్యారంటీల పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అడీషనల్ కలెక్టర్ గణేష్ అన్నారు. శనివారం స్థానిక సిటిజన్ క్లబ్లో 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంపై నియోజకవర్గ స్థాయి అవగాహన సదస్సు స్థానిక ఆర్డీవో ఉమారాణి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అడీషనల్ కలెక్టర్, ఆర్డీవో ఉమారాణిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల పథకాలలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పెన్షన్లు, మహాలక్ష్మి ఉచిత బస్సు సౌకర్యం, గృహ జ్యోతి ఉచిత విద్యుత్ 200 యూనియట్ల లోపు మహాలక్ష్మి పథకం క్రింద రూ.500 గ్యాస్ సబ్సిడీతో పాటు సన్నరకం ధాన్యం బోనస్ రైతు భరోసా బ్యాంకు లింకేజి వడ్డీలేని రుణాలు, ఇందిరమ్మ చీరెలు, కొత్త రేషన్ కార్డుల పంపిణి లాంటి పథకాలను సదివ్వినియోగం చేసుకోవాలని అర్హులైన వారందరికి ఈ పథకాలు



వర్తిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్, ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎన్.వసుమతి, స్థానిక ఎంపిడివో శ్రీనివాసరావు, తహసీల్దార్ రవిచందర్‌రెడ్డి, వివిధ మండలాల అధికారులు పాల్గొన్నారు.




# నర్సంపేటలో వీధి కుక్కల నివారణ చర్యలు



**నర్సంపేట, మే 2, ప్రభాతవార్త**

పట్టణ పరిధిలోని 26వ వార్డు, 17వ వార్డుల్లో వీధి కుక్కల ఏరివేత కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. రెండు రోజుల క్రితం పట్టణంలో జరిగిన కుక్కల దాడుల ఘటనలను తీవ్రంగా పరిగణించిన మున్సిపల్ యంత్రాంగం ప్రజల భద్రత దృష్ట్యా ముందస్తు చర్యలకు ఉపక్రమించింది. ఈ కార్యక్రమాన్ని 26వ వార్డు కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్, 17వ వార్డు కౌన్సిలర్ ఎం.డి. అయూబ్ స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. పట్టణంలోని మొత్తం 30 వార్డుల్లోనూ వీధి కుక్కల నివారణ చర్యలు కొనసాగుతాయని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. కుక్కల దాడుల సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా తక్షణమే స్పందించి, పకడ్బందీ చర్యలు చేపట్టిన కౌన్సిలర్ల చొరవపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పట్టణ వాసుల భద్రతే తమ ప్రాధాన్యమని, వీధి కుక్కల నివారణ చర్యలు పూర్తయ్యే వరకు నిరంతరాయంగా సాగుతుందని నాయకులు పేర్కొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ



**ఖానాపురం, మే 2, ప్రభాతవార్త**

ఖానాపురం న్యూగణేష్ ఆటో యూనియన్ అధ్యక్షుడు రంగుకుమార్ తండ్రి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను యూనియన్ సభ్యులు శనివారం పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు ఉపాధ్యక్షుడు మడత బిక్షపతి, క్యాషియర్ కందిగా రాంబాబు, కమిటీ సభ్యులు మర్రి సురేష్, మాయల ఏకాంబరం, గుల్లపల్లి సదానందం, జటంగి నాగరాజు, మున్నేరు గలీబ్, నరసింహారావు, గాంధీ, కొయ్యల అనిల్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రంజిత్‌రెడ్డి

**నెక్కొండ, మే 2, ప్రభాతవార్త**



మండలంలోని సూరిపల్లి సొసైటీ వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయగా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్‌చౌహాన్, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ మాదటి శ్రీనివాస్, కొనిజేటి బిక్షపతి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, అనుముల శ్రీధర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తకొండ రాజు, బోడ ప్రవీణ్, సీఈఓ కదారి విరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎస్సార్

గణపురం, మే 2 ,ప్రభాతవార్త



గణపురం రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలోని విక్రయించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం!! !!మండలంలోని బుద్ధారం గ్రామంలో వినాయక గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు. మాట్లాడుతూ రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర 2389 రూపాయలతో పాటుగా బోనస్ 500 రూపాయలు ఇస్తుందని తెలిపారు, వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్పీఎం 18 నుండి 20 వరకు మరియు బ్లోయర్ ఆన్ లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియజేయాలని ఇలా చేయడం వల్ల ధాన్యంలో తాలు ఉండదని తెలిపారు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు. మధ్యవర్తి జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులకు సమయానికి డబ్బులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో తేమ ప్రమాణాలు, కొలతలు సక్రమంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్న వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విడిది నేని శ్రీలత అశోక్. ఉప సర్పంచ్ ఐలయ్య. మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్. ఏపిఎం ఇమామ్. డిపిఎం చౌహన్. వినాయక గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు చెరుకు భాగ్యశ్రీ. కార్యదర్శి పావుడాల విజయ లలిత. కోశాధికారి. కో రెడ్డి దేవేంద్ర. ఉపాధ్యక్షురాలు పావుడాల శారద. సహాయ కార్యదర్శి అల్లాడి లక్షి ్మ. వివోఏ. అరుణ. వివోఏ విజేందర్. తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో 16 ఎకరాల మక్క జొన్న పంట దగ్ధం

**రూ 8 లక్షల ఆస్తి నష్టం**

**ఆదుకోవాలని రైతుల వేడుకోలు**

చిట్యాల, మే 2 ప్రభాతవార్త:



ప్రమాదవశాత్తు విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ సంబంధించి 16 ఎకరాల మక్క జొన్న పంట దగ్ధమైన సంఘటన మండలంలోని తిరుమలాపురం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. బాధితులు, గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఆ రెల్లి కృష్ణ మూర్తి 4 ఎకరాలు, బొజ్జం సదయ్య 2 ఎకరాలు, గోపగాని చిన్న వెంకటేశ్వర్లు 4 ఎకరాలు, గోపగాని రవీందర్ 4 ఎకరాలు, ఆనందం 2 ఎకరాల మక్కా జొన్న పంటలు సాగు చేసినట్లు చెప్పారు. పంట కోత సమయం రావడంతో కూలీలతో గురు , శుక్రవారం లో పంటలను కోసి కంకులను చేలల్లోనే ఉంచారు. ఈ నేపథ్యంలో ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు షార్ట్ సర్క్యూట్ సంబంధించి 16 ఎకరాల్లో నిలువ ఉన్న ఎండిన చో ప్ప తోపాటు మొక్కజొన్న కంకులు పూర్తిగా కాలిపోయినట్లు బాధితులు విలపిస్తూ చెప్పారు. గమనించిన గ్రామస్తులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో అప్పటికే ఎగిసిపడుతున్న మంటలను ఆర్పి వేసినట్లు చెప్పారు. ఈ సంఘటనలో సుమారు రూ 8 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు రైతులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్సై పోచంపల్లి సతీష్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

## చికిత్స పొందుతున్న వారిని కలిసి ధైర్యం చెప్పిన మాజీ ఎమ్మెల్యే

కాటారం, మే 2, ప్రభాతవార్త



అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పలువురిని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం పరామర్శించారు. వరంగల్‌లోని లాస్య హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న కాటారం మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన కటుకు రాజబాపు, కాటారంకు చెందిన ఓడెల లక్షి ్మ, మరియు మహదేవపూర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాల్వ సమ్మయ్యలను ఆయన స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, వారికి అందుతున్న చికిత్స గురించి వైద్యులతో చర్చించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని, త్వరగా కోలుకునేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లను కోరారు. అధైర్యపడకండి, మీకు ఏ అవసరం వచ్చినా నేను అండగా ఉంటాను అని బాధితులకు మరియు వారి కుటుంబ సభ్యులకు పుట్ట మధుకర్ భరోసా ఇచ్చారు. పరామర్శ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, అయిలి రాజబాబు, ఆడెపు రమేష్, ఎండి పైజిపాషా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంథనిలో ఘనంగా సీనియర్ బ్లాక్ బెల్ట్ శంకర్ గౌడ్ సన్మాన కార్యక్రమం

**మాజీ ఎంపీటీసీ శంకర్ గౌడ్ కు అరుదైన గౌరవం**

.కాటారం, మే 2, ప్రభాతవార్త



షోటోకాన్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, మంథని శాఖ ఆధ్వర్యంలో ఒక విశేష కార్యక్రమం నిర్వహించబడింది. కరాటే క్రీడలో సీనియర్ బ్లాక్ బెల్ట్ సాధించడమే కాకుండా, సామాజిక సేవలో చురుగ్గా పాల్గొంటున్న దామెరకుంట మాజీ ఎంపీటీసి మారగోని శంకర్ గౌడ్ ని అకాడమీ సభ్యులు ఘనంగా సన్మానించారు. సీనియర్ గ్రాండ్ మాస్టర్ నూకల బానన్న మరియు సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ నాగరాజు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ ని శాలువా కప్పి, పూలమాలలతో గౌరవించి, కరాటే రంగంలో ఆయన అందిస్తున్న స్ఫూర్తిని కొనియాడారు. అనంతరం గ్రాండ్ మాస్టర్ నూకల బానన్న మాట్లాడుతూ.. శంకర్ గౌడ్ రాజకీయాలలో ఉంటూనే, మార్షల్ ఆర్ట్స్ పట్ల మక్కువతో సీనియర్ బ్లాక్ బెల్ట్ స్థాయికి చేరుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. యువత క్రమశిక్షణతో కూడిన కరాటే విద్యను అభ్యసించాలని, అది కేవలం ఆత్మరక్షణకే కాకుండా మానసిక ధైర్యానికి తోడ్పడుతుందని వివరించారు. సన్మాన గ్రహీత శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. తనను గుర్తించి సన్మానించిన షోటోకాన్ కరాటే అకాడమీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కరాటే విద్యను భావితరాలకు అందించడంలో తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. అకాడమీ ప్రతినిధులు, కరాటే విద్యార్థులు మరియు స్థానిక నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మెరుగైన ఆరోగ్యాన్ని అందించడమే బాల భరోసా

**-డియంహెచ్‌వో రవిరాథోడ్**

మహబూబాబాద్ టౌన్, మే 2, ప్రభాతవార్త:



పిల్లలకు మెరుగైన ఆరోగ్యాన్ని అందించడమే బాల భరోసా కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని మహబూబాబాద్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్ తెలిపారు. శనివారం ఆర్‌బిఎస్‌కే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డియంహెచ్‌వో మాట్లాడుతూ ఏప్రిల్ 27 నుండి ప్రారంభమైన బాల భరోసా కార్యక్రమం అని, అంగన్వాడి కేంద్రాలకు హాజరవుతున్న ప్రీ స్కూల్ పిల్లల ఆరోగ్య అభివృద్ధిని మెరుగుపరుచడం లక్ష్యంగా చేపట్టబడిందన్నారు. అలాంటి పిల్లలను ఆర్‌బిఎస్‌కే బృందాలకు రిఫర్ చేయగా వైద్య బృందాలు సవివరంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేస్తున్నట్లు తెలిపారు. చిన్నపిల్లల్లో ఉన్న ఆరోగ్య సమస్యలను తొందరగా గుర్తించి సమయానికి చికిత్స అందించడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యమన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ లక్ష్మినారాయణ, కొప్పు ప్రసాద్, స్వామి, ఆర్‌బీఎస్‌కే వైద్యాధికారులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ప్రతి ఇంటికి సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకోవాలి

**సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్**

గణపురం, మే 2, ప్రభాతవార్త



గణపురం ప్రతి ఇంటికి సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకొని విద్యుత్ ను ఆదా చేయాలని సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంపై అవగాహన కల్పించారు. గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇళ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకొని ప్రతి నెల 360 యూనిట్ల వరకు విద్యుత్ ను పొందవచ్చు అన్నారు. విద్యుత్ బిల్లులు తగ్గించడం కోసం ఈ పథకం లక్ష ్యమన్నారు. గృహ అవసరాలకు ఉపయోగించుబికునేవారు దరఖాస్తులు చేసుకొని సబ్సిడీ పొందవచ్చు అన్నారు. ఎలక్ట్రిసిటీ ఏఈ వెంకటరమణ ఉప సర్పంచ్ కృష్ణ. వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరి కోత సమయంలో బ్లోయర్ ఆన్ చేసి ఉంచాలి

**ఎస్సై పోచంపల్లి సతీష్**

**తహసిల్దార్ కార్యాలయంలో హార్వెస్టర్ల యజమానులకు అవగాహన సదస్సు**

చిట్యాల, మే 2 ప్రభాతవార్త:

10 కోత సమయంలో హార్వెస్టర్ల డ్రైవర్లు బ్రోయర్ ఆన్ చేసి చేయాలని, ఫలితంగా నాణ్యమైన విత్తనాలు వస్తాయని ఎస్సై పోచంపల్లి సతీష్, డిప్యూటీ తాహ సిల్దార్ అనిల్ కుమార్ లు తెలిపారు. ఈ మేరకు శనివారం తహసిల్దార్ కార్యాలయంలో హార్వెస్టర్ల యజమానుల, డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్, డిప్యూటీ తహసిల్దార్ అనిల్ కుమార్ లు మాట్లాడుతూ యాసంగిలో రైతులు సాగుచేసిన పంట పొలాలు కోతకు వచ్చిన నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వారు తెలిపారు. ప్రధానంగా ధాన్యంలో నలుసు , తేమశాతం తగ్గడానికి హార్వెస్టర్ల డ్రైవర్లు కోత సమయంలో తప్పనిసరిగా బ్రోయర్లను ఆన్ చేసి కోతలు ప్రారంభించాలని తెలిపారు. రైతులు కల్లాల్లో దాన్యాన్ని ఆరబెట్టి అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని సూచించారు. వరి కోత సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని వారు కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించి , ప్రభుత్వం అందించే బోనస్ ను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. సమావేశంలో చల్లగరిగ ఏఈఓ దీపక్, హార్వెస్టర్ల యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.



# డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ

**-జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ఇకపై జిల్లాస్థాయితో పాటు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో కూడా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ తెలిపారు. శనివారం కలెక్టర్ మాట్లాడుతూ మహబూబాబాద్, తొర్రూరు డివిజన్ కార్యాలయంలో ఇక నుండి ప్రతి సోమవారం ఉదయం 10.30గంటల నుండి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. జిల్లాలోని ఆయా మండలాల ప్రజలు డిపిఆర్‌వో కార్యాలయంలో తమ సమస్యల పరిష్కార నిమిత్తం ధరఖాస్తు చేసుకోవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## పది ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం

**మహబూబాబాద్ టౌన్,మే2,ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పదొవతరగతి ఫలితాల్లో మండలంలోని ఈదులపూసపల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూజారి వీరయ్య ఆధ్వర్యంలో అత్యధిక మార్కులు సాదించిన అప్రా తబస్సుమ్ 576మార్కులు, జానకి నందిని 571, సపావత్ ప్రవళిక 546, కన్నెబోయిన సంజన 538 లను ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు. జిల్లాలోనే ప్రభుత్వ పాఠశాల విభాగంలో 576మార్కులు సాదించి ద్వితీయ స్థానంలో నిలిచిన అప్రా తబస్సుమ్‌కు రూ.5వేల నగదు ప్రొత్సహకాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈదులపూసపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు గత నాలుగు సంవత్సరాలుగా అత్యున్నత ప్రతిభ కనబరుస్తున్నారని ఈ యెడాది 10మందికి పైగా 500లకు పైగా మార్కులు సాదించారని సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో అంకితభావంతో పనిచేసే ఉపాద్యాయులు ఉన్నారని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. సన్మాన కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ దూపటి స్పందనవినయ్‌గౌడ్, బ్రహ్మణపల్లి సర్పంచ్ కోట ఎల్లేష్, ఉప సర్పంచ్ బండారు మహేష్ ముఖ్య అతిధులుగా పాల్గొనగా ఈ కార్యక్రమంలో దారావత్ భద్రు, గొర్రె శ్రీనివాస్, ఓం ప్రకాష్, కోటయ్య, స్వప్న, నాగరాజు, రాచకొండ ఉపేందర్, సూర్యతేజ, విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్**

**బయ్యారం,మే2,ప్రభాతవార్త:**

బయ్యారం మండలం కొత్తపేటలో రైతులకు ఊరటనిచ్చే విధంగా సొసైటి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర అందేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, మద్యవర్తుల అవసరం లేకుండా రైతులు నేరుగా తమ పంటను కొనుగోలు కేంద్రంలో విక్రయించి ప్రభుత్వ మద్ధతు ధరను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రం ఇంచార్జ్‌లు చల్ల సురేష్, వడ్డె ఉదయ్, ఉప సర్పంచ్ రావి వీరభద్రరావు, రామ్మూర్తి, రాజు, వార్డు సభ్యులు రాంబాబు, శ్రీను, కార్యదర్శి రఘువీర్, కోటేశ్వర్‌రావు, కృష్ణ, సుధాకర్, వెంకటరామారావు, దుర్గారావు, పుల్లయ్య, కుమార్, భాస్కర్, వెంకన్న, ఆదినారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయస్థాయి క్యాంపుకు ఎంపికైన విశ్వశాంతి విద్యార్థిని శ్రీలక్ష్మి

**గార్ల,మే2,ప్రభాతవార్త:**



మండలకేంద్రంలోని విశ్వశాంతి విద్యాలయంలో పదొవ తరగతి చదువనున్న విద్యార్థిని ఎదునూరి శ్రీలక్ష్మి గార్ల బాస్కెట్‌బాల్ అసోసియేషన్ తరుపున శిక్షణ పొంది రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి బాస్కెట్‌బాల్ జాతీయ క్యాంపుకు ఎంపిక కావడం అభినందనీయమని స్కూల్ కరస్పాండెంట్, సొసైటి మాజీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి, ప్రిన్సిపల్ పసుపులేటి రమేష్‌లు అన్నారు. ఈ నెల 4నుండి 20వ తేదీ వరకు వోక్సెన్ యూనివర్సిటి నందు జాతీయ స్థాయి క్యాంపు శిక్షణకు హాజరుకానుందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో చక్కటి ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపిక అయ్యేవిధంగా చక్కటి శిక్షణ అందించిన గార్ల బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ సూత్రపు జయశంకర్, సభ్యులు, కోచ్‌లను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయక్యాంపుకు ఎంపిక కావడం పట్ల అసోసియేషన్ చైర్మన్ వంగా రామన్న, వైస్‌చైర్మన్ జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, ప్రసిడెంట్ సిఐ నటేష్, సభ్యులు డివైఎస్‌ఓ జ్యోతి, కోచ్‌లు శేఖర్, పవన్, సొమంత్, ఉమేష్, శంకర్, రిజ్వాన్, సీనియర్ క్రీడాకారులు, విశ్వశాంతి ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

## తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌గౌడ్‌ను కలసిన చిదిరాల జ్ఞానేశ్వర్

**మహబూబాబాద్ రూరల్,మే2,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్‌ను హైద్రాబాద్‌లోని వారి నివాసంలో మహబూబాబాద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిదిరాల జ్ఞానేశ్వర్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1980 ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షునిగా మహేష్‌కుమార్‌గౌడ్ నాయకత్వంలో ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కలసి పనిచేసిన రోజుల్ని స్మరించుకున్నారు. మహేష్‌కుమార్ గౌడ్ నాయకత్వంలో నాడు పనిచేయడం గర్వంగా ఉందని వారు ఈ రోజు రాష్ట్ర పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించడం సంతోషకరం అన్నారు. మరల తిరిగి వారి నాయకత్వంలో మహబూబాబాద్ మున్సిపాలిటిలో నా సతీమణి 19వ వార్డు కౌన్సిలర్‌గా చిదిరాల అరుణ పనిచేయడం ఆనందదాయకమన్నారు. వారి ఆశీస్సులు మాకు ఎల్లవేళల ఉంటాయని, వారి సహకారంతో మహబూబాబాద్ మున్సిపాలిటి 19వ వార్డును ఆదర్శవార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు.

## కొత్తపేటలో ఆసరా పెన్షన్లు అందక మండుటెండలో వృద్ధుల ఇబ్బందులు

**-పెన్షన్ పైకంలో రూ.16గోవిందా..!**

**బయ్యారం,మే2,ప్రభాతవార్త:**



మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలో పోస్టఆఫీస్ సిబ్బంది ద్వారా ఆసరా పెన్షన్‌దారులకు ప్రతి నెల ఆసరాను అందజేయడం పరిపాటిగా మారింది. ఏప్రిల్ ఆసరా పెన్షన్ కోసం శనివారం కొత్తపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో పెన్షన్ కోసం ఎండను సైతం లెక్కచేయకుండా వృద్ధులు, మహిళలు, వికలాంగులు పెన్షన్ డబ్బుల కోసం అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఆసరా పెన్షన్ నెలకు రూ.2016 ఇవ్వాల్సి ఉండగా అన్ని రకాల పెన్షన్ లబ్ధిదారులకు పైన 16 రూపాయలు ఇవ్వడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అధికారులు స్పందించి సక్రమంగా ప్రభుత్వం అందించిన ఆసరా పెన్షన్ సక్రమ మార్గంలో ఆసరా లబ్ధిదారులకు అందేవిధంగా కృషి చేయాలని పలువురు వేడుకుంటున్నారు. దీనిపై కొత్తపేట పోస్ట్ ఆఫీస్ బీపీఎం గట్టు కమలాకర్‌ను వివరణ కోరగా ఆరోగ్యరిత్య మూడు నెలలు సెలవు పెట్టానని ఏబిపిఎం బాలాజీ ఒక్కరే ఉండడంతో గ్రామ పంచాయతీలో ఆసరా పెన్షన్‌లు పంపిణీ వేరే వారికి అప్పజెప్పడం జరగిందని వారు పంపిణీ చేయడంలో కొంత ఆలస్యం జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పెర్కొన్నారు.

## ఉప్పలపాడు పంచాయతీలో మంచినీటి సమస్యకు చెక్

**-సర్పంచ్ పానుగోత్ వెంకన్న**

**బయ్యారం,మే2,ప్రభాతవార్త:**

ఉప్పలపాడు గ్రామపంచాయతీ గొల్లగూడెంలో మంచినీటి సమస్యలతో గ్రామస్థులు పడుతున్న ఇబ్బందులను గ్రహించిన సర్పంచ్ పానుగోత్ వెంకన్న బోర్‌రిపేర్ చేయించి నూతన మోటార్ బిగించి శనివారం బోర్‌వెల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీలో నీటి ఎద్దడిని ముందే గ్రహించి వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చేయడమే ద్యేయంగా పెట్టుకున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ గ్రామాన్ని ఆదర్శగ్రామంగా నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏనుముద్దల హరిబాబు, మలేష్, లింగన్న, రైమాత్, లింగన్న, ప్రశాంత్, లింగన్న, అనిల్, ప్రజలు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న ఎస్సైకి సన్మానం

**చిన్నగూడూరు,మే2,ప్రభాతవార్త:**

బదిలీపై వెళ్తున్న ఎస్సై ప్రవీణ్‌కు చిన్నగూడూరు మండల కేంద్రంలో స్థానికులతో కలసి పార్టీలకు అతీతంగా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై చేసిన సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించారు. ఎస్సై ప్రవీణ్‌కుమార్ తన విధులలో నిబద్ధతతో పనిచేశాడని శాంతిభద్రత పరిరక్షణలో ఆయన చేసిన సేవలు అభినందనీయమని పెర్కొన్నారు. బదిలీపై వెళ్తున్న ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ఇక్కడ పనిచేయడం సంతృప్తికరంగా ఉందని, మండల ప్రజలు అందరు సహకరించారని, అదేవిధంగా కొత్తగా వచ్చిన ఎస్సై కూడా ఇదే విధంగా సహకరించాలని అన్నాడు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సంపత్‌కుమార్, ఎస్సై కుశ కుమార్, ఎంఈవో రవికుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల రంగారెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు, వల్లూరి కృష్ణారెడ్డి, మూల మురళీధర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కమలాకర్, రమేష్, చెన్నయ్య పాల్గొన్నారు.



# ప్రభుత్వం చేపట్టిన 99రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## -ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్

మరిపెడ,మే2,(ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99రోజుల ప్రణాళికలోని అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్ పిలుపునిచ్చారు. శనివారం మరిపెడ మండలకేంద్రంలోని భార్గవ్ ఫంక్షన్ హాల్లో ఇంచార్జ్ అధనపు కలెక్టర్



పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారిగా అమలు చేస్తున్నామని ప్రభుత్వ ఫలాలు అందరికి అందేలా ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అధికారులకు ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శకంగా సేవలు అందించాలని, ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేశారు. గ్రామస్థాయిలో ఫీల్డ్ విజిట్స్ పెంచాలని సూచించారు. అనంతరం వ్యవసాయ, వైద్య, హౌసింగ్, ఐకేపి, ఐసిడిఎస్ శాఖలకు సంబందించిన స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారిణి సరిత, జిల్లా అధికారులు వెంకటేశ్వర్లు, రవిరాథోడ్, హరిప్రసాద్, జిల్లాలోని ఆయా మున్సిపాలిటిల కమీషనర్లు, గ్రామస్థాయి అధికారులు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### ఎంపి బలరాంనాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన..

## డాక్టర్స్ వింగ్ టీపీసీసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ వీరన్ననాయక్

మహబూబాబాద్ టౌన్,మే2,(ప్రభాతవార్త):

మహబూబాబాద్ ఎం.పి పోరిక బలరాంనాయక్‌ను క్యాంపు కార్యాలయంలో శనివారం డాక్టర్స్ వింగ్ టీపీసీసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ వీరన్ననాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్వహించాల్సిన హెల్త్ క్యాంపులపై



విస్తృతంగా చర్చించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, మండలాల్లో డాక్టర్స్ వింగ్ కమిటీలను ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేస్తానని డాక్టర్ వీరన్ననాయక్ తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, వైద్యులు ఉన్నారు.

# ఉత్సవ విగ్రహ ప్రాణ ప్రతిష్ట

గూడూరు, మే 2, (ప్రభాతవార్త)

స్థానిక శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్వామివారి ఉత్సవ విగ్రహానికి శనివారం ప్రాణ ప్రతిష్ట, సంప్రోక్షణ వేడుక నిర్వహించారు. ఆలయంలో గతంలో ఉన్న ఉత్సవమూర్తి విగ్రహం



చాలా చిన్నదిగా ఉండడంతో ఆలయ చైర్మన్ ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి తన స్వంత ఖర్చుతో పంచలోహాలతో స్వామి వారి ఉత్సవ విహగ్రహాన్ని తయారు చేయించి ఆలయానికి అందజేసారు. కాగా స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల వేళ ఈ ఉత్సవ విగ్రహానికి శనివారం ఆలయ ప్రాంగణంలోని కళ్యాణమండపంలో ఆలయ అర్చకులు జల, క్షీరాధివాసము, తత్వన్యాస ఆదివాస హోమాలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులు ఉత్సవ విగ్రహానికి పాలు, జలంతో అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వాంకుడోతు సునితకొమ్మాలునాయక్, ఆలయ కమిటి ప్రతినిధులు, లక్ష్మీనారాయణస్వామి సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన సిఐ

గూడూరు, మే 2, (ప్రభాతవార్త)

గూడూరు గ్రామపంచాయతి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గూడూరు సిఐ వర్స విజయ్‌కుమార్, సర్పంచ్




వాంకుడోతు సునితకొమ్మాలునాయక్‌లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని ప్రయాణీకులు, బాటసారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రారంభ సూచకంగా తొలి మంచినీటి గ్లాసును సర్పంచ్ సునిత సిఐ విజయ్‌కుమార్‌కు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ గిరిధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ చంటి స్వామి, వార్డు సభ్యురాలు శిరీష, కాంగ్రెస్ నాయకులు బీరం శ్రీపాల్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి శివరాత్రి సంపత్, ఎండి రసూల్, రాసమల్ల యాకయ్య, ఎలమందల శ్రీనివాస్, సురేష్, కృష్ణ, సునిల్, సురేందర్, విశ్రాంత హెచ్ఎం భిక్షపతి, పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

# మెగా రైతు మేళా నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లను చేయాలి..

## .మే 5,6, 7 తేదీల్లో రైతు మేళా..

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ...

హన్మకొండ బ్యూరో.మే 2. (ప్రభాత వార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మే 5, 6,7 తేదీల్లో నిర్వహించే మెగా రైతు మేళా నిర్వహణ ఏర్పాట్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం కింద మే 4 నుండి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల లో భాగంగా ఈనెల 5 6 7 తేదీల్లో జరగనున్న మెగా రైతు మేళా నిర్వహణ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించి మెగా రైతు మేళా నిర్వహణ ఏర్పాట్లు ,సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మే 5, 6,7 తేదీల్లో నిర్వహించే మెగా రైతు మేళా కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన రైతులు హాజరవుతారని, కాబట్టి అధికారులు సమన్వయంతో ఎలాంటి లోటు పాట్లు జరగకుండా ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని సూచించారు. నోడల్ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కమిటీలు మెగా రైతు మేళా కార్యక్రమం ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రవి, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, ఆర్ అండ్ బి ఈ ఈ సురేష్ బాబు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# మహిళాల భద్రతపై అవగాహన

కేసముద్రం, మే 2, (ప్రభాతవార్త)

మహబూబాబాద్ షీ టీం ఆధ్వర్యంలో " ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో మహిళల భద్రత గురించి అవగాహన కలిగించారు. ఉప్పరపల్లి, బిచ్చ తండా, సప్పిడి గుట్ట



తండా, గ్రామాలలో ఉపాధి హామీ మహిళ కూలీలతో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్సై సునంద మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో మహిళల భద్రత, అలాగే పని ప్రదేశాలలో జరిగే దోపిడీ, వేధింపులు, మోసపూరిత చర్యల గురించి వివరించారు. వ్యక్తిగత భద్రతా చర్యలు, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించడం, అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ సహాయం పొందే మార్గాలపై అవగాహన కల్పించారు. మహిళలు తమ హక్కులను తెలుసుకొని, ఎటువంటి వేధింపులు ఎదురైనా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారుఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సర్పంచ్, వార్డు సభ్యులు షీ టీం ఎస్ఐ సుధాకర్ అరుణ,పార్వతి పాల్గొన్నారు.

# అలరించిన బండ్లు తిరుగుడు వేడుక ప్రభ వాహనాల సందడి

గూడూరు, మే 2, (ప్రభాతవార్త)

శ్రీలక్ష్మీనారాయణస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం నిర్వహించిన బండ్లు తిరుగుడు వేడుక పట్టణ వాసులను అలరించింది. గత నెల 27 నుండి స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్న క్రమంలో శనివారం ఉదయం నుండి ఆలయ ప్రాంగణంలో బలిహారణం, సదస్యం, ఇతర నిత్య పూజలు నిర్వహించగా సాయంత్రం వేళ బండ్లు తిరుగుడు వేడుక కొంత ఆలస్యంగా ప్రారంభమైనప్పటికీ ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. స్వామి వారిని అశ్వవాహనంపై ఆలయ ప్రాంగణం నుండి ఊరేగింపుగా అంగడి మైదానం వరకు తరలించగా సేవ వెంట ఎడ్ల బండ్లు, వాహనాలు అనుసరించారు. భక్తి పాటలు, నృత్యాలతో ఆలయం నుండి అంగడి మైదానం వరకు ఊరేగింపు పూర్తి చేసిన తర్వాత మైదానంలో స్వామి వారి సేవ చుట్టు వాహన ప్రదక్షిణ నిర్వహించారు. రాత్రి 9 గంటల వరకు ఈ వేడుక కొనసాగింది. ఇదిలా ఉండగా బండ్లు తిరుగుడు వేడుకలో ప్రభ బండ్ల సందడి పట్టణ వాసులను ఆకట్టుకుంది. హనుమాన్ దీక్షా స్వాములు ప్రత్యేకంగా కాషాయ ధ్వజాలతో ఏర్పాటు చేసిన ప్రభ వాహనంతో పాటు కాంగ్రెస్, బిజెపి, ఎంసిపిఐయు పార్టీలకు చెందిన వారు ఆయా పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ప్రభ వాహనాలను సిద్ధం చేసి స్వామి వారి సేవ వెంట ఊరేగించారు. ప్రభ బండ్ల ప్రదర్శనలో తమ ప్రభ వాహనం వద్ద హనుమాన్ దీక్షా స్వాములు నృత్యాలు చేస్తూ కొనసాగగా రాజకీయ పార్టీల ప్రభ వాహనాల వద్ద ఆయా పార్టీల నాయకులు నృత్యాలు చేస్తూ వెంట నడిచారు.



# భూపాలపల్లిలో దత్తత సహాయ కేంద్రం హెల్ప్‌డెస్క్ ప్రారంభం

**జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు**

**మహిళా శిశు సంక్షేమ శాఖ**

**అధికారి జి. మల్లేశ్వరి వెల్లడి**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో దత్తత సహాయ కేంద్రం హెల్ప్‌డెస్క్‌ను భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జి. మల్లేశ్వరి




మాట్లాడుతూ... ఈ హెల్ప్‌డెస్క్ జిల్లా మరియు పరిసర ప్రాంతాల్లో దత్తత కోరే వారికి సరైన మార్గదర్శకత్వం అందిస్తుందని తెలిపారు.పిల్లల హక్కులను పరిరక్షిస్తూ, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అధికారిక దత్తత ప్రక్రియ గురించి తెలియజేయడమే ఈ కేంద్రం ముఖ్య ఉద్దేశమని జి. మల్లేశ్వరి తెలిపారు. మాతృత్వం ఒక వరమని, ఆ వరానికి నోచుకోని వారు లేదా దత్తత ద్వారా పిల్లలను పొందాలనుకునే వారు తప్పనిసరిగా అధికారిక విధానాల ద్వారా మాత్రమే దత్తత తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఈ సహాయ కేంద్రాన్ని సంప్రదించవచ్చని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, డీసిపియూ సోషల్ వర్కర్ కుమార్, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ గుర్రం తిరుపతి, ప్రవీణ్, కళావతి, సాయిరాం, శోభ, శైలజ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ

**దివ్యాంగులు సమాజం లో ఆత్మ గౌరవం తో జీవించాలి**

**మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు,**

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**పాల్గొని దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేశారు**

వరంగల్ సిటీ మే2 ప్రభాతవార్త

వరంగల్ జిల్లా ఎనుమాముల మార్కెట్‌లో జిల్లా సంక్షేమ శాఖ అధికారిని బి.రాజమణి అధ్యక్షతన వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాలకు చెందిన దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ,పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ అభినందనీయమని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వం దివ్యాంగులకు సంపూర్ణ భరోసా ఇస్తుంది అన్నారు. దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించేలా ప్రభుత్వం పనిచేస్తోందని, త్వరలో ఇందిరమ్మ ఇళ్లను కూడా అందిస్తామని తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఉపకరణాలు పొందిన దివ్యాంగులకు అభినందనలు తెలియజేసి,ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు.తెలంగాణ దివ్యాంగుల సహకార సంఘం చైర్మన్ ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ఇంత విస్తృత స్థాయిలో ఉపకరణాల పంపిణీ ఇదే తొలిసారి అని తెలిపారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి. రాజమణి మాట్లాడుతూ అర్హులైన దివ్యాంగులందరికీ పరికరాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఇంకా పొందని వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 26 రెట్రో ఫిట్టెడ్ మోటరైజ్ వాహనాలు,7 బ్యాటరీ ఆపరేటెడ్ వీల్‌చైర్లు,2 ల్యాప్‌టాప్‌లు డిగ్రీ విద్యార్థులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంధ్యారాణి,జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి,జిల్లా మార్కెటింగ్ అధికారి, సంక్షేమ శాఖ సిబ్బంది, సిడిపివోలు,దివ్యాంగుల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాలి

**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

వర్ధన్నపేట/మే 02 ప్రభాత వార్త



తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు అంకితభావంతో పనిచేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పిలుపునిచ్చారు. శనివారం వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి క్రాస్ రోడ్డులోని కళ్యాణలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయం మరియు మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని కొనియాడారు. గత 10 ఏళ్లలో జరగని అభివృద్ధిని కేవలం రెండున్నర ఏళ్లలోనే సుసాధ్యం చేశాం. ప్రజల భాగస్వామ్యంతోనే పరిపాలన విజయవంతమవుతుంది అని ఆయన పేర్కొన్నారు.

**రైతులకు, మహిళలకు అండగా..**

రైతు సంక్షేమం కోసం రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానిదేనని ఆయన గుర్తుచేశారు. రైతు భరోసా, రైతు బీమాతో పాటు సన్న వడ్లకు బోనస్ అందిస్తూ అన్నదాతల కుటుంబాల్లో ప్రభుత్వం వెలుగులు నింపుతోందన్నారు. అలాగే, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు ఆర్థిక చేయూతను వివరిస్తూ.. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఇందిర మహిళా శక్తి చీరలు, వడ్డీ లేని రుణాల చెక్కులను పంపిణీ చేశారు.

**నియోజకవర్గ అభివృద్ధికి కొత్త రూపు**

వర్ధన్నపేట నియోజకవర్గంలో త్వరలో చేపట్టబోయే అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యే ప్రస్తావిస్తూ అంతర్జాతీయ ప్రమాణాలతో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు, వర్ధన్నపేటలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం. వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే పేదలకు మెరుగైన వైద్యం చేరువవుతుంది.నియోజకవర్గంలో మినీ స్టేడియం, సబ్ జైల్, బంజారా భవన్ నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయని, పనులు వేగవంతం చేస్తామని తెలిపారు.

**విద్యార్థులకు, తల్లిదండ్రులకు సూచన**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడ్డాయని, పదో తరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడకుండా, ప్రభుత్వ విద్యా సంస్థలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. హాస్టల్ విద్యార్థులకు డైట్ ఛార్జీలు 40!!, కాస్మెటిక్ ఛార్జీలు 200!! పెంచినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి, ఇల్లంద మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, ఆర్డీఓ సుమ, తహశీల్దార్ విజయసాగర్,విక్రంకుమార్,ఏసీపీ అంబటి నర్సయ్య, వివిధ శాఖల అధికారులు, కార్పొరేటర్లు, మహిళా సంఘాల ప్రతినిధులు , కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు మామిడి తోట కాలిన ప్రదేశాన్ని పరిశీలించిన విద్యుత్ అధికారులు

వర్ధన్నపేట/మే 02 ప్రభాత వార్త



మండలం లోని ఇల్లంద గ్రామంలో నిన్న 11 కేవీ వైరు తెగి తెగిపడి మంటలు చెలరగడంతో నిన్న 5 ఎకరాల విస్తరించి ఉన్న కోతకు వచ్చిన మామిడి తోట 50 శాతం దగ్ధం అవడంతో నేడు విద్యుత్ సిబ్బంది తో కలిసి డి.ఈ దానయ్య పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నామని 11 కేవీ ఇన్సులేటర్ ఫెయిల్ అయి లైన్ కట్టు అవడంతో ప్రమాదం సంభవించిందని తెలిపారు. దాదాపు 82 చెట్లు పాక్షికంగా దగ్ధం అయినవని ప్రతి చెట్టుకు మామిడి కాయలు కాసి కోత దశకు ఉన్న కాయలు అన్ని కాలిపోయాయని వివరించారు. ఈ పరిశీలనకు ఏ.డి నట్రాజు, ఏఈ తరుణ్,లైన్ ఇన్స్పెక్టర్ దామోదర్,ఏ.ఎల్.ఎం సుమన్,జె.ఎల్.ఎం విజయ్,జె.ఎల్.ఎం కొక్కుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబు ఇలాకాలో రెచ్చిపోతున్న బీటీ3 విత్తన మాఫియా

**రైతుల జీవితాలతో చెలగాటం...!**

**బిఆర్ఎస్ కాటారం మండల యూత్**

**అధ్యక్షులు రామిల్ల కిరణ్ డిమాండ్**

**నిషేధిత బీటీ 3 విత్తనాల అక్రమ సరఫరా**

కాటారం, మే 2, ప్రభాతవార్త

పక్క రాష్ట్రాల నుంచి 'ఆంధ్ర బాయ్' వంటి వ్యక్తుల ద్వారా నిషేధిత బీటీ !!3 (హెర్బిసైడ్ టోలరెంట్ ) విత్తనాల చీకటి వ్యాపారం తెలంగాణలో స్వైరవిహారం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం మరియు పర్యావరణ శాఖలు ఇప్పటికీ ఈ జాతి విత్తనాలను అనుమతించకపోయినా, లక్షల కుటుంబాల జీవనాధారమైన రైతుల పొలాల్లోకి వాటిని విక్రయిస్తున్న సందేహాలు బలంగా వస్తున్నాయి.

**రైతులకు జరిగే నష్టాలేంటి..?**

**పర్యావరణ విధ్వంసం....**

భూమిలోని సహజ పోషకాలను హరించే ఈ విత్తనాల వల్ల భవిష్యత్తులో పొలాలు అక్కడక్కడా ఎడారులా మారే ప్రమాదం ఉందంటున్నారు.

**రసాయన ప్రమాదం...**

గ్లైఫోసేట్ వంటి ప్రమాదకర హెర్బిసైడ్లను ఎక్కువ వాడకం వల్ల రైతులు, కూలీలు తీవ్రమైన అనారోగ్య సమస్యల బారిన పడుతున్నట్లు ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**నష్టపరిహారం లేకపోవడం...**

అనుమతి లేని విత్తనాలు కావడంతో పంట ఫెయిలయినా రైతుకు బీమా (ఇన్సూరెన్స్ ) లాంటి ఎటువంటి పరిహారం దొరకకపోవడం కూడా పెద్ద నష్టం.

**అధికారులు మూలాఖత్ లోనేనా..?**

జిల్లా అధికారులు ఈ మాఫియా సభ్యులతో ముందే ఒప్పందాలు చేసుకుంటున్నట్లు సూచనలు వస్తున్నాయని, మే నెలలోనే విత్తనాల పంపిణీ టార్గెట్ పెట్టుకున్న సమాచారం బయటపడుతుండటంతో నిఘా వ్యవస్థలు నిద్రపోతున్నాయా లేక మామూళ్ల మత్తులో ఉన్నాయా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయని బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు రామిల్ల కిరణ్ ఆరోపించారు.సరిహద్దులు, మేడారం జాతర సమయంలో చీకటి ట్రాఫిక్‌మేడారం జాతర



వంటి పెద్ద జాతరల సమయంలో ట్రాన్స్‌పోర్ట్, కార్గో ద్వారా విత్తనాలు తరలిస్తుంటే పోలీసులు సరిగా తనిఖీలు నిర్వహిస్తున్నారా అనే సందేహం నెలకొంటోంది. టాస్క్ ఫోర్స్ దాడులు కేవలం కంటితుడుపు చర్యలేనా అనే అనుమానం వస్తుందన్నారు. మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కొందరు ప్రజాప్రతినిధుల సహకారం లేకుంటే ఇలాంటి అక్రమ వ్యాపారం ఏళ్ల తరబడి సాగదనేది ప్రధాన అనుమానమని అన్నారు. రైతుల జీవితాలను రక్షించాల్సిన ప్రభుత్వమే ఇప్పటికైనా ఈ నెట్‌వర్క్‌ను అంతిమంగా ఛేదించాల్సిన అవసరం ఉందన్నారు.

**చీకటి దందాను పూర్తిగా అడ్డుకోవాలి...**

ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని, సరిహద్దుల వద్ద తనిఖీలు కఠినతరం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కేవలం కింది స్థాయి ఏజెంట్లను పట్టుకోవడం కాదు, వీరి వెనుక ఉన్న పెద్ద తలకాయలను బయట పెట్టి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేకపోతే రైతుల్లో పెల్లుబికి మొదలయ్యే ఆగ్రహం ఆ పాలకవర్గానికి పెద్ద ధర చెల్లించే పరిస్థితి రావచ్చన్నారు.

# వ్యవసాయం పండగగా.. రైతులకు అండగా..!

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**భూమి హక్కులు, ఇందిరమ్మ ఇళ్లులపై ఎమ్మెల్యే సూచనలు...**

**ఆరోగ్యం, విద్య, ఉపాధి:**

**జిల్లా అభివృద్ధికి కొత్త ప్రాజెక్టులు**

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో కలెక్టర్ దిగ్విజయం హామీ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

వ్యవసాయం దండగ కాదు పండగ చేస్తూ రైతులకు అండగా నిలబడుతున్నామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో 30 వేల ఎకరాలకు భూమి హక్కులు లేక రైతుల ఇబ్బందులు పడుతున్నారని సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి భూ హక్కు పట్టాలిస్తామని తెలిపారు. సాదా బైనామా భూములకు కూడా పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులకు పట్టాలిస్తే రైతు కంట ఆనందం వెల్లివిరుస్తుందని పేదలు దున్నుకునే భూములకు పట్టాలు ఇచ్చేందుకు సీఎం అంగీకరించారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ భవనాల్లో నిర్వహిస్తున్నట్లయితే అటువాటికి శాశ్వత భవనాలు నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ, మండల, జిల్లా స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అట్టి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు నిర్వహించుకొని వైద్య సేవలు పొందాలని తెలిపారు. వ్యాధులు వచ్చిన తర్వాత మందులు వాడే దానికంటే ముందుగానే ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకొని జాగ్రత్త పడటం మంచిదని సూచించారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో 12 కోట్లతో ఎమ్మారై, 3.40 కోట్లతో సిటీ స్కాన్, 40 లక్షలతో వెంటి లేటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 165 రకాల పరీక్షలు చేసే పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నూతనంగా క్యాజువాలిటీ నిర్మాణానికి అలాగే 1.90 కోట్లతో డ్రైనేజీ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాలు మున్సిపాలిటీ అభివృద్ధికి ఆదాయాన్ని సమకూర్చుకొని ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పన పనులు చేపట్టాలని తెలిపారు. అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. 26 కోట్లతో నర్సింగ్ కళాశాల నిర్మిస్తున్నామని, అలాగే 50 కోట్లతో ఏటీసీ భవనం నిర్మించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 600 ఏటిసి కేంద్రాల నిర్మించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి 70 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో జాబ్ మేళా నిర్వహించి 2,700 మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని రానున్న రోజుల్లో జాబ్ మేళా నిర్వహించి మరి కొంతమంది నిరుద్యోగులకు ఉపాధి



అవకాశాలు కల్పిస్తామన్నారు. జిల్లా కేంద్రంలో సింగరేణి సౌజన్యంతో 36 కోర్సుల్లో వృత్తి నైపుణ్యం శిక్షణ కేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 12వ తేదీన పాఠశాలలు పున ప్రారంభం రోజున విద్యార్థులకు యూనిఫామ్స్, పుస్తకాలు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్ని సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు 200 శాతం డైట్ చార్జీలు, 40!! కాస్మొటిక్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం పనులు చేపట్టామని, 18 నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. కొడవటంచ దేవాలయాన్ని మరో యాదగిరిగుట్ట లాగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మోడల్ నియోజకవర్గంగా తీర్చి దిద్దేందుకు జిల్లా యంత్రాంగం ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పని చేయాలని ఆయన స్పష్టం చేశారు. పార్టీలు కచ్చితంగా జిల్లాను అభివృద్ధి చేయాలని అభివృద్ధిలో మనందరం పోటీ పడాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం జిల్లాలో దిగ్విజయంగా జరుగుతున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి నుండి గ్రామీణ ప్రాంతం వరకు ఈ కార్యక్రమాలు అమలు జరుగుతున్నట్లు తెలిపారు. వార్డు సభ్యులు, సర్పంచులు, కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అవగాహన కల్పించామని అన్నారు. చేపట్టిన కార్యక్రమాలను అన్ని శాఖలలో అమలు చేశామన్నారు. ప్రతి గ్రామం, మున్సిపాలిటీల్లో గ్రామసభలు నిర్వహించి శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేసి అమలు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా హెల్త్ కార్యక్రమాలు నిర్వహించి వైద్య పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. పోలీస్ రమణా శాఖ ద్వారా అరైవ్ ... అలైవ్ కార్యక్రమం నిర్వహించి రోడ్డు భద్రతపై కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామస్థాయిలో రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. క్రైమ్ కంటే రహదారి ప్రమాదంలో చాలామంది మరణిస్తున్నారని ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రానున్న రోజుల్లో జరగనున్న రైతు వారం, సంక్షేమ వారోత్సవాలు, చైల్డ్ సేఫ్టీ, నో డ్రగ్స్, వ్యవసాయం, యువజన సర్వీసులు, విద్య, మహిళలు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు ఉన్నాయని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. క్షేత్రస్థాయి వరకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, అభివృద్ధి కోసం ఇన్నోవేషన్ ఐడియాలు అమలు చేయాలని తెలిపారు. అనంతరం నేతన్న భద్రత భీమా క్రింద ఇద్దరికి 10 లక్షలు పంపిణీ చేశారు. అలాగే దత్తత సహాయ కేంద్రం హెల్ప్ డెస్క్ ప్రారంభించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఏఎస్పి నరేష్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య , అన్ని శాఖల జిల్లా ధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, కౌన్సిలర్లు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

---

## వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని

**క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసింది**

మే 02, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :

తెలంగాణ క్రీడా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో ఏర్పాటు చేసిన వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా వేసవి క్రీడా శిక్షణ కార్యక్రమాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో మొత్తం 21 రకాల క్రీడల్లో శిక్షణ అందించబడుతుందని తెలిపారు. ఈ వేసవి శిక్షణ శిబిరానికి 350 మంది విద్యార్థులు ఎంపిక కావడం సంతోషకరమని, ఇది యువతలో క్రీడలపై ఆసక్తిని పెంచుతుందని అన్నారు. పిల్లలు క్రీడలలో రాణించేలా తాను తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. క్రీడలు కేవలం శారీరక దారుఢ్యానికే కాకుండా, భవిష్యత్‌లో ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలకు కూడా మార్గం చూపుతాయని ఆయన స్పష్టం చేశారు. యువత క్రీడలను అలవాటు చేసుకుని శ్రమతో ముందుకు సాగితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడా శాఖ అధికారి ప్రశాంత్, నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోచ్ లు ,క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



---

## ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

**టీజేఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్**

మే 02, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :



ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, అధ్యక్షుడు డీవీకే రావు ఇద్దరు శనివారం బస్సు భవన్లో ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసినప్పుడు ఆర్టీసీ విలీనమ, లేక యూనియన్ల అనుమతా ? ఏదో ఒకటి ముందుగా చర్చించుకుని చెప్పండి అని అనడంతో విలీనానికే ప్రాధాన్యం చేస్తున్నట్టు, అట్టి విషయాన్ని ఆర్టిసి వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డికి వినతి పత్రం సమర్పించినట్లు హనుమంత్ ముదిరాజ్ స్థానిక ప్రభాతవార్తకి తెలియజేశారు. తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేసిందని తెలిపారు. విలీనం తర్వాత ప్రభుత్వంలో ఉన్న యూనియన్ లో ఎట్లా ఉంటే అదే విధంగా ఆర్టీసీలో యూనియన్ లో కొనసాగించే విధంగా చూడాలని ఎండి ని కోరినట్లు ప్రభాతవార్తకు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను నెరవేర్చిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నరేందర్, సిటీ రీజినల్ సెక్రటరీ బుల్లెట్ పాండు, నాయకులు మల్లేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నట్లు తెలియజేశారు.

---

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

భీమదేవరపల్లి/ఎల్కతుర్తి:మే 2 (ప్రభాతవార్త)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో శనివారం రోజున రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం , వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు యాక్షన్ ప్లాన్ లో భాగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు నేరుగా రైతులను కలుసుకొని వ్యవసాయంలో అనుసరించాల్సిన ముఖ్య అంశాలపై అవగాహన కల్పించారు. తక్కువ యూరియా వినియోగంతో సాగు ఖర్చులను తగ్గించుకోవడం నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అవసరమని సూచించారు. అలాగే అవసరమైన మేరకు మాత్రమే రసాయనాల వినియోగం ద్వారా ప్రకృతిని సంరక్షించుకోవాలని తెలిపారు. పంట మార్పిడి విధానాన్ని పాటించడం ద్వారా సుస్థిర ఆదాయం సాధ్యమవుతుందని మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వరి వంగడాలను పండించి రైతులు ఆర్థికంగా లాభపడవచ్చని పేర్కొన్నారు. సేంద్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తి సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు చురుకుగా స్పందించి శాస్త్రవేత్తలు అందించిన సూచనలు సాంకేతికతలను తమ వ్యవసాయంలో అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ శకుంతల దేవి, గోపిక, ఏవో రాజకుమార్ పున్నంచందర్ గ్రామ సర్పంచ్ మంకని పద్మ చేరాల ,ఉపసర్పంచ్ మదే కుమారస్వామి, ఆయిల్ షెడ్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రభావతి , స్థానిక రైతులు తదితరులు హాజరయ్యారు.



# ఫీజులు విద్యార్థుల ఖాతాలో వేయడం హర్షణీయం

పరకాల మే 2 ( ప్రభాత వార్త

)ఫీజు రియింబర్స్ మెంట్ నిధులను నేరుగా విద్యార్థుల ఖాతాలో జమచేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షణీయమని పరకాల పురపాలక సంఘం 14వ వార్డు మాజీ కౌన్సిలర్ మార్క ఉమాదేవి రఘుపతి గౌడ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల శనివారం ఆమె ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఫీజు రియింబుర్స్ మెంట్ మొత్తాన్ని నేరుగా విద్యార్థుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని తీసుకున్న నిర్ణయం వల్ల విద్యార్థులకు నేరుగా లబ్ధి చేరడమే కాకుండా, కాలేజీ యాజమాన్యాలకు కూడా సకాలంలో ఫీజులు అందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ నిర్ణయం పారదర్శకతకు నిదర్శనమని, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని కొనియాడారు. ఇప్పటివరకు మధ్యవర్తిత్వం, ఆలస్యం వంటి సమస్యలు ఉండేవని, ఈ కొత్త విధానం వల్ల అవి గణనీయంగా తగ్గుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఫీజులను స్వయంగా చెల్లించే విధానం ద్వారా బాధ్యత పెరుగుతుందని, అదే సమయంలో కాలేజీలకు కూడా ఆర్థిక ప్రవాహం సక్రమంగా జరుగుతుందని అన్నారు. దీంతో విద్యా వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తీసుకుంటున్న ఇలాంటి నిర్ణయాలను స్వాగతిస్తున్నామని తెలిపారు



# ఖాకీలో కరుణ.. విధి నిర్వహణలో ధీరత్వం

ఆత్మకూరు : ప్రభాత వార్త మే 2

పోలీస్ అంటే కేవలం లాఠీ పట్టుకున్న అధికారి మాత్రమే కాదు, ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే ఒక భరోసా అని నిరూపిస్తున్నారు ఆత్మకూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సిఐ) సంతోష్. ఆయన అంకితభావం, నిరంతర ప్రజా సేవను గుర్తిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తాజాగా ఆయనను రివార్డుతో సత్కరించారు. సిఐ సంతోష్ విధి నిర్వహణలో ఖ్రెండ్లీ పోలీసింగ్ఖ కేవలం నినాదంగా కాకుండా ఒక విధానంగా అమలు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడిని మర్యాదపూర్వకంగా పలకరించడం, వారి సమస్యను ఓపికగా విని తక్షణ పరిష్కారం చూపడం ఆయన ప్రత్యేకత. దీంతో పోలీస్ యంత్రాంగంపై సామాన్య ప్రజల్లో నమ్మకం రెట్టింపయ్యింది. శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ పడకుండానే, ప్రజల పట్ల స్నేహపూర్వక వైఖరిని కనబరుస్తూ ఆయన అందరి మన్ననలు పొందుతున్నారు. కేవలం నేరాల నియంత్రణకే పరిమితం కాకుండా, సమాజ శ్రేయస్సు కోసం సంతోష్ విశేషంగా కృషి చేస్తున్నారు. మత్తు పదార్థాల మహమ్మారి నుండి యువతను రక్షి ంచేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సైబర్ నేరాలు, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై గ్రామాలు, పాఠశాలలు, కాలేజీలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి పౌరులను అప్రమత్తం చేస్తున్నారు. నిరంతరం గ్రామాల్లో పర్యటిస్తూ, ప్రజలతో నేరుగా మమేకమై శాంతి భద్రతల పరిస్థితిని సమీక్షి ంచడం ఆయన పనితీరుకు నిదర్శనం



# ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

హనుమకొండ బ్యూరో:మే 2.ప్రభాత వార్త

..రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి అందే విధంగా అధికారులు కృషి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా పరకాల పరిధిలోని మహాదేవ ఫంక్షన్ హాలులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పరకాల నియోజకవర్గస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, పలువురు జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు ఆయా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు గురించిన వివరాలను వివరించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి, తదితరులు పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరకాల నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తున్న తీరును మహిళా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు వివరించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. అంతర్జాతీయ విద్యా ప్రమాణాలతో విద్యార్థులకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్స్ ను తీసుకువస్తుందన్నారు. మహిళలు



ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు, సంక్షేమ పథకాలను అందిస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని, తద్వారా నిరుపేదల సొంతింటి కల నెరవేరుతుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు కళ్లారా చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూనే విద్యా వైద్యానికి అత్యంత ప్రాముఖ్యతను ఇస్తుందన్నారు. సిఎస్ఆర్ ఫండ్స్ తో అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఏవైనా సాంకేతికంగా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని పరిష్కరించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు తెలియజేయాలని అధికారులకు తెలియజేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు నైపుణ్య శిక్షణతో పాటు స్వయం ఉపాధి సాధించే విధంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా మహిళలతో ఏర్పాటు చేస్తున్న డెయిరీ కోసం ఎమ్మెల్యే పట్టుదలతో పని చేస్తున్నారని ఎంపీ కడియం కావ్య అన్నారు

# సంక్షేమ పథకాలు అర్హులకు చేరి ఫలితాలు అందినప్పుడే ప్రభుత్వ లక్ష్యం సాధ్యం

ప్రభాతవార్త సుబేదారి:

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సక్రమంగా చేరి, వాటి ప్రయోజనాలను పొందినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. రవి పేర్కొన్నారు. ఈ సమావేశం నియోజకవర్గ ప్రత్యేక అధికారి, ఆర్డీవో రమేష్ రాథోడ్ అధ్యక్షతన నిర్వహించబడింది. కార్యక్రమాన్ని రాష్ట్ర గేయాలాపనతో ప్రారంభించారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలతో మమేకమై సమగ్ర అభివృద్ధి సాధనకు కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులు 99 రోజుల యాక్షన్ ప్లాన్ కింద చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన పురోగతిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రస్తుత మరియు రాబోయే సంక్షేమ పథకాలపై ప్రజలకు సమగ్ర అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులందరికీ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జనగణన ప్రక్రియలో భాగంగా ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు జరుగుతున్న స్వీయ గణన)లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. వ్యవసాయం, మాదకద్రవ్యాల నిర్మూలన, ప్రజా ఆరోగ్యం వంటి అంశాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎయిడ్స్, టిబి వంటి దీర్ఘకాలిక వ్యాధులపై అపోహలను తొలగించేందుకు ర్యాలీలు, సదస్సులు, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రమేష్ రాథోడ్, డీసీఎస్ఓ వాజిద్ అలీ, ఏడి వ్యవసాయం రవి, మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, జిల్లా పర్యాటక అధికారి శివాజీ, మండల రెవెన్యూ అధికారి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ రంగాల పరిరక్షణకు ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే శరణ్యం

హసన్ పర్తి, మే 2, ప్రభాతవార్త.

స్వతంత్ర భారతదేశంలో పేదరికం నిర్మూలించి సమానత్వాన్ని సమ సమాజాన్ని నిర్మించడానికి ప్రభుత్వ రంగ సంస్థ రక్షి ంచుకోవలసిన ఆవశ్యకత ఆసన్నమైందని సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి అన్నాడు. శనివారం హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా హాజరై బిక్షపతి మాట్లాడుతూ ప్రభుత్వ రంగంలోనే రిజర్వేషన్లు అమలు చేయడానికి అవకాశం ఉంటుందని సామాజిక న్యాయం జరుగుతుందని ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన తెలిపాడు .ఎన్నికల నిర్వహణలో ఈవీఎంల తొలగించాలని ,దామాషా ఎన్నికల పద్ధతి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశాడు. సిలిండర్ ధరలు నిత్యవసర వస్తువుల ధరలు పెంచడం మూలంగా పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోలేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ధరలు అదుపు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. ఐకెపి కేంద్రాలలో కల్లాల్లో వడ్లు ,మక్కలు పేర్కుపోయి ఉన్నాయని అకాల వర్షం రాకముందే కొనుగోలు పూర్తి చేయాలని కోరాడు. పెండ్యాల రాంపూర్ హనుమకొండ, పరకాల, వంగపహాడ్ ప్రాంతాలలో గుడిసెలు వేసుకున్న వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలన్నారు ముచ్చర్ల గ్రామంలో అసైన్డ్ భూములను భూ అక్రమ దారుల నుంచి రక్షి ంచి నిరుపేదలకు పంచాలని లేనియెడల సిపిఐ భూ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, బి కే యం యు జాతీయ నాయకులు మోతే లింగారెడ్డి, నేదునూరి రాజమోళి , రేణిగుంట్ల రాజయ్య, ముజీగ అజయ్,వడ్లూరి సుధాకర్, భద్రయ్య ,రవికుమార్ తదితరులు

# రోడ్డుకు అడ్డంగా ఉన్న రాళ్ళను తొలగించాలి.

ప్రభాతవార్త సుబేదారి

:హనుమకొండ హంటర్ రోడ్ లోని ఎస్ ఎల్ ఎన్ విల్లాస్, శ్రీరామ్ కాలనీ, ఒంటరి హిల్స్ ప్రకాష్ రెడ్డి పేటకు కు వెళ్లే దారిలో గుర్తుతెలియని వ్యక్తులు రోడ్డుకు అడ్డంగా పెద్దపెద్ద బండరాలను మోహరించారు. దీనివల్ల దీన్ దయాల్ కాలనీ నుండి ప్రకాష్ రెడ్డి పేటకు వెళ్లే ప్రధాన రహదారిపై వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు రాత్రి వేళలో రహదారి మూసి ఉండటం తెలియక వాహనదారులు క్రింద పడిపోయి గాయాల పాలవుతున్నారు త్వరితగతిన అధికారులు తగు చర్యలు తీసుకొని రహదారిపై ఉన్నటువంటి రాళ్లను తొలగించి వాహనాలకు రాకపోకలను సుగుమం చేయవలసిందిగా స్థానికులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు



# మాదన్నపేట జెడ్పీహెచ్ఎస్‌లో 100 ఉత్తీర్ణత: విద్యార్థులకు ఘన సన్మానం

!కమలాపూర్: ప్రభాతవార్త

్త.కమలాపూర్ మండలం మాదన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు 100!! ఫలితాలు సాధించిన సందర్భంగా అభినందన సభ నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులను, ప్రధానోపాధ్యాయులు గంగు ప్రభాకర్ రావుని శాలువాలతో సత్కరించి స్వీట్లు పంచారు. విద్యార్థినులకు ప్రోత్సాహకంగా నగదు బహుమతులు కూడా అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రావు, మాట్లాడుతూ, "చదువుకు పేదరికం అడ్డురాకూడదు. ఆర్థికంగా ఏ ఇబ్బంది ఉన్నా ప్రధానోపాధ్యాయుడి ద్వారా నా దృష్టికి తీసుకురండి. నావంతు సాయం చేసి మీ చదువుకు అండగా ఉంటాను. బాగా చదివి తల్లిదండ్రులకు, మన ఊరికి మంచి పేరు తేవాలి" అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ కత్తి రమేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఎగ్గడి రజిత, ప్రధానోపాధ్యాయుడు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో మహిళ మృతి

భీమదేవరపల్లి: మే 2 (ప్రభాతవార్త)

విద్యుత్ ఘాతంతో మహిళ మృతి చెందిన ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని విశ్వనాథ్ కాలనీలో చోటు చేసుకుంది. ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపిన వివరాల మృతుని కుమారుడు వల్లపు మహేందర్ ఇచ్చిన ఫిర్యాదు తన తల్లి వల్లపు సారమ్మ(52) మధ్యాహ్నం సమయంలో ఇంట్లో మోటర్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినదని రెండు కాళ్లకు కాలిన గాయాలు మోచేతి వద్ద కాలిన గాయం అయిందని మృతురాలి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

